@vaartanews @mvnewstv

మన మీ.. వార్త

ప్రతి అక్షరం... ప్రజల కోసం

తెలుగు దిన పత్రిక

www.mivaartanews.com

TGBIL/25/A0512

సోమవారం
21 సెప్టెంబర్ 2026

సూర్యపేట, హైదరాబాద్

MANA MI VARTA NEWS

సంపుటి : 02
సంచిక :80
పేజీలు : 12 వెల : 5/-

IN MEDIA PUBLICATION PVT LTD

PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE |







## తేజస్‌లో ప్రయాణించిన భారత్.. జపాన్ ఎయిర్‌ఫోర్స్ చీఫ్‌లు

- ఆకట్టుకున్న ఇరుదేశాల సైనిక విన్యాసాలు
- జోధ్‌పూర్‌లో భారత్- జపాన్ సైనిక విన్యాసాలు
- ఈ విన్యాసాలలో భారత్ తరపున పాల్గొన్న తేజస్, సుకోయ్-30ఎంకేఐ, రఫేల్.. జపాన్ నుంచి పాల్గొన్న ఎఫ్-2ఏ ఫైటర్ జెట్

2



## కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం దుష్ప్రచారం చేస్తున్నారు

- దళితుల భూముల్లో అంగుళం కూడా తీసుకోం..
- ఆయన మాటలు నమ్మొద్దు
- కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై విచారణ నేపథ్యంలో దళిత రైతులకు నోటీసులు
- దళితుల భూములపై మంత్రి పొంగులేటి భరోసా
- భూ రికార్డుల పరిశీలన హక్కుల పరిరక్షణకేనని, భూసేకరణ కాదని వివరణ
- దళితులు, గిరిజనుల భూ హక్కులకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ



హైదరాబాద్

రాష్ట్రంలోని దళితుల భూముల్లో అంగుళం కూడా ప్రభుత్వం తీసుకోదని, వారి భూములకు పూర్తి భద్రత కల్పిస్తామని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం స్పష్టం చేశారు. దళితులు, గిరిజనుల భూములను లాక్కోవడం ప్రజల ప్రభుత్వ విధానం కాదని ఆయన తేల్చిచెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం దళితుల భూములకు పూర్తి రక్షణ కవచంగా - మిగతా3లో



## విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన బీజేపీ, ఆర్ఎస్ఎస్

- విద్యార్థులకు అండగా రాహుల్: కాంగ్రెస్
- విద్యార్థులను అణచివేస్తున్న వ్యవస్థ వెనుక ఉన్నది బీజేపీ ఆర్ఎస్ఎస్ వాళ్లేనని కాంగ్రెస్ ఆరోపణ
- విద్యా వ్యవస్థను గుల్లగా మార్చి, అవినీతిమయం చేశారని విమర్శ

2



## ఓటర్ల తొలగింపు వెనుక అమిత్ షా ఉన్నారు

ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు

# అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు



- ఇందిరమ్మ ఫ్లాట్ లబ్ధిదారులకు గుడ్‌న్యూస్
- నేటి నుంచే అలాట్‌మెంట్ లెటర్స్
- హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికైన లబ్ధిదారులకు నేటి నుంచి హౌజింగ్‌బోర్డు అలాట్‌మెంట్ లెటర్స్ జారీ చేయనుంది
- ఈ మేరకు లబ్ధిదారుల మొబైళ్లకు నేరుగా పత్రాలను పంపనుంది
- అధికారిక వెబ్‌సైట్ నుంచీ డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ప్రకటించింది

హైదరాబాద్

ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు శుభవార్త చెప్పింది. ఎంపికైన దరఖాస్తుదారులకు సోమవారం నుంచి అలాట్‌మెంట్ లెటర్లు జారీ చేయనున్నట్లు తెలంగాణ హౌసింగ్ బోర్డు (టీజీహెచ్‌బీ) ప్రకటించింది. లబ్ధిదారుల రిజిస్టర్డ్ మొబైల్ నంబర్లకు నేరుగా వాట్సాప్, ఎస్సెమ్మెస్ ద్వారా ఈ పత్రాలను పంపనున్నారు. అలాగే టీజీహెచ్‌బీ అధికారిక వెబ్‌సైట్ నుంచి కూడా వీటిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. మరోవైపు శేరిలింగంపల్లి నియోజకవర్గం రాయదుర్గంలో ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణానికి గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం శంకుస్థాపన చేయనున్నారు. మల్కం చెరువు వెనుక భాగంలో సుమారు రూ.750 కోట్లకుపైగా విలువైన 2.85 ఎకరాల ప్రభుత్వ స్థలంలో ఈ ప్రాజెక్టును - మిగతా10లో

## యూపీలోని వీధుల్లో నడిచే మహిళను వేధించే సాహసం ఎవరూ చేయరు

- వీధిలో నడిచే ఆడపిల్లను వేధించే సాహసం ఎవరైనా చేస్తారా? అలా చేస్తే మరణ శాసనం రాసుకున్నట్లే
- యూపీలో మహిళల భద్రతపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కీలక వ్యాఖ్యలు
- తన హయాంలో మతపరమైన అశాంతి పూర్తిగా తొలగిపోయింది

2



## నేను వాళ్లూ, వీళ్లూ వదిలిన



- కొడంగల్‌లో పాంచజన్య సంకల్ప సభ
- కొడంగల్ గడ్డపై నుంచి చెబుతున్నా.. నేను ఎవరి బాణాన్ని కాదు అంటూ కవిత వ్యాఖ్యలు
- అధికారానికి దూరంగా ఉన్న బహుజనుల బాణాన్ని నేనని వ్యాఖ్య
- యువత, బహుజనుల కోసం ఎవరితోనైనా పోరాడుతానని ప్రకటన
- అక్షరాస్యత విషయంలో సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించిన కవితః

2



## మనవాళ్లు చైనాకు పట్టుబడ్డప్పుడు నా పనైపోయిందనుకున్నా

- యువ ఐపీఎస్ అధికారిగా ఉన్నప్పటి ఘటనను గుర్తుచేసుకున్న డోభాల్
- ఆయన పంపిన నిఘా బృందాన్ని చైనా సైన్యం అదుపులోకి తీసుకుంది
- ఈ ఘటనతో తన కెరీర్ ముగిసిపోయిందని భావించినట్లు వెల్లడి
- హెడ్ క్వార్టర్స్ ఇచ్చిన తప్పుడు మ్యాపుల వల్లే సమస్య తలెత్తిందని విచారణలో తేలింది
- ఐఐటీ రూర్కీ స్నాతకోత్సవంలో పాత జ్ఞాపకాలను పంచుకున్న డోభాల్

# '120' స్పీడ్‌తో గాల్లో కలుస్తున్న ప్రాణాలు

- ఓఆర్ఆర్ ఎక్కితే దిగుతామన్న గ్యారెంటీ లేదు!
- అజాగ్రత్త, అతివేగం కారణంగా ఈ ఏడాది 9 నెలల వ్యవధిలోనే ఓఆర్ఆర్‌పై 28 ప్రమాదాలు
- ఈ ఘటనల్లో 20 మంది ప్రాణాలు కోల్పోయారు
- ఓఆర్ఆర్‌పై భద్రతా చర్యలు తీసుకోవాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.



హైదరాబాద్

అజాగ్రత్త, అతి వేగం, నిర్లక్ష్యం ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్)పై వరస ప్రమాదాలకు కారణమవుతున్నాయి. మేడ్చల్, శామీర్‌పేట, కీసర, ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ల పరిధుల్లో ఓఆర్ఆర్ 35 కిలోమీటర్లు విస్తరించి ఉంది. వీటిలో ముఖ్యంగా 9, 7, 6 ఎగ్జిట్ల పరిధిలో ఓఆర్ఆర్‌పైకి వచ్చే వాహనాలు ఎప్పటికప్పుడు ప్రమాదాలకు గురవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే రోడ్డెక్కితే తిరిగొస్తామో లేదో అనే భయం వాహనదారుల్లో నెలకొంది. ఈ సంవత్సరం ప్రారంభమయినప్పటి నుంచి నేటి వరకు 9 నెలల వ్యవధిలో ఓఆర్ఆర్‌పై 28 ప్రమాదాలు జరిగాయి. ఈ ఘటనల్లో 20 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇటీవల సంఘటనలను పరిశీలిస్తే మరమ్మతులకు గురైన వాహనాలు రహదారి పక్కన - మిగతా10లో

## సంపాదకీయం

# మాతృదేశంపై మానవీయ వెలుగులు

నా మేధో వ్యాసంగాలలో నేను చాలావరకు ఒంటరిగానే కృషి చేస్తాను. పూర్వ విద్యార్థుల సంఘాలకు దూరంగా ఉంటాను. వాట్సాప్ గ్రూపులలో చేరడం నాకు ఇష్టం లేదు. ప్రముఖ హాస్యనటుడు గ్రూచో మార్క్స్ ఆలోచనా విధానమే నాది కూడా. 'నన్ను సభ్యుడిగా చేర్చుకోవడానికి ఏ క్లబ్ అయితే సిద్ధంగా ఉంటుందో అలాంటి క్లబ్‌లో నేను ఎప్పటికీ చేరను' అని గ్రూచో అన్నాడు. ఢిల్లీలో ఉన్నప్పుడు (1980ల్లో) కొన్ని సంవత్సరాల పాటు పీపుల్స్ యూనియన్ ఫర్ డెమొక్రాటిక్ రైట్స్ (పీయూడీఆర్)కు సన్నిహితంగా మెలిగేవాణ్ణి. ప్రతి శనివారం త్రివేణి కళా సంఘంలో జరిగే పీయూడీఆర్ సమావేశాలకు హాజరవుతుండేవాణ్ణి. పరిశోధక విద్యార్థిగా నాకు లభించే ఉపకార వేతనం నుంచి ఒక స్వల్ప మొత్తాన్ని ఆ హక్కుల సంఘానికి ఇస్తుండేవాణ్ణి. ఒక సందర్భంలో పీయూడీఆర్ ఏర్పాటు చేసిన నిజనిర్ధారణ సంఘంలో సభ్యుడిగా కూడా ఉన్నాను. ఆ హక్కుల సంఘంలో నేను ఎన్నడూ కీలక కార్యకర్తగా లేను. సహ ప్రయాణికుడిని, సానుభూతిపరుడిని మాత్రమే. పౌరహక్కుల పరిరక్షణలోను, ప్రజాస్వామిక చైతన్యాన్ని పెంపొందించడంలోనూ పీయూడీఆర్ కృషి పట్ల నాకు అపార గౌరవాభిమానాలు ఉన్నాయి. 1990ల్లో నేను ఢిల్లీ నుంచి బెంగళూరుకు మారాను. దీంతో ఆ హక్కుల సంఘంతో నా సన్నిహిత సంబంధం తెగిపోయింది. ఇటీవల ప్రచురితమైన అంకితా పాండే పుస్తకం 'దీవఏశీఎఅఅస్త్ర చాశ్రీశ్రీఅవం: జఱజఱశ్రీ నాఱఎవశీఱవం చాష్ఱజఱంఎ ఱఅ ×అఎఱఖ' చదివినప్పుడు పీయూడీఆర్‌తో నా సంబంధాలు జ్ఞాపకమొచ్చాయి. 'ఖశ్రీశ్రీఎ ఖష్ఱజఱంఎ'కు ఉదాహరణగా పౌర హక్కుల సంఘాలను ఆమె పేర్కొన్నారు. 'ప్రత్యక్ష, వ్యక్తిగత లేదా భౌతిక ప్రయోజన సంబంధం లేనివారు ఒక అణగారిన వర్గానికి మద్దతుగా చేపట్టే సామూహిక చర్య'గా 'అల్లే యాక్టివిజం'ను ఆమె నిర్వచించారు. భారతదేశ పౌరహక్కుల ఉద్యమాల్లో రెండు విస్తృత ధోరణులు ఉన్నాయని అంకితా పాండే వివరించారు. ఒకటి-- రాజ్యాంగంలో క్రోడీకరించిన పౌరుల హక్కుల రక్షణ కాగా, మరొకటి ప్రజల విస్తృత సామాజిక, ఆర్థిక హక్కుల సాధన.

1970ల్లో కలకత్తా కేంద్రంగా పనిచేసిన అసోసియేషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ డెమొక్రాటిక్ రైట్స్ (ఏపీడీఆర్) స్వతంత్ర భారతదేశంలో ప్రప్రథమ పౌర హక్కుల సంఘం. నక్సలైట్ ఉద్యమంతో సంబంధమున్న జైలు ఖైదీలపట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఈ తొలి పౌరహక్కుల సంఘం విశేష కృషి చేసింది.

కాలక్రమానుసారంగా ఏపీడీఆర్ మొట్టమొదటి హక్కుల సంఘం అయినప్పటికీ విస్తృత కృషి చేసిన హక్కుల సంఘం మాత్రం పీయూడీఆర్ అని చెప్పవచ్చు. పలు దశాబ్దాల పాటు చేసిన కృషిలో దాదాపు 300 నివేదికలను ఈ సంఘం ప్రచురించింది. విచారణలో ఉన్న ఖైదీలపై పోలీసుల క్రౌర్యం, ఎన్‌కౌంటర్ మరణాలు, అసంఘటితరంగ కార్మికుల దుస్థితి, అడవులపై ఆదివాసీల హక్కులకు ఎసరు పెట్టిన చట్టాలు, మహిళలపై దాడులు, దౌర్జన్యాలు, దళితులపై దురాగతాలు, మతపరమైన మైనారిటీలపై వివక్ష మొదలైన అంశాలపై ఏపీడీఆర్ నివేదికలు పథ నిర్దేశకమైనవి. ఆ నివేదికల్లో అనేకం ఇప్పుడు ఏపీడీఆర్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. న్యూఢిల్లీ కేంద్రంగా పనిచేసిన పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్ (పీయూసీఎల్) మరో ప్రముఖ హక్కుల సంఘం. న్యాయకోవిదుడు జస్టిస్ వీఎం తార్కుండే సారథ్యంలో ఇది పలు రాష్ట్రాల్లో పనిచేసింది. ఆంధ్రప్రదేశ్ సివిల్ లిబర్టీస్ కమిటీ, హ్యూమన్ రైట్స్ ఫోరమ్ ఉభయ తెలుగు రాష్ట్రాలలో క్రియాశీలకంగా ఉన్నాయి. మహారాష్ట్రలో క్రియాశీలకంగా ఉన్న కమిటీ ఫర్ ది ప్రొటెక్షన్ ఆఫ్ డెమొక్రాటిక్ రైట్స్ వ్యవస్థాపకులలో అస్ఘర్ అలీ ఇంజినీర్ ఒకరు.


అంకితా పాండే పుస్తకంలోని ఒక అధ్యాయం భారతదేశంలోని పౌరహక్కుల సంఘాల ప్రధాన కార్యాచరణ రూపమైన 'నిజనిర్ధారణ నివేదికల (ఫ్యాక్ట్--ఫైండింగ్ రిపోర్ట్స్)పై దృష్టి సారించింది. హింసను ప్రేరేపించడంలోనూ, తద్వారా పౌరుల భద్రత, రక్షణ, ప్రజాస్వామ్య హక్కులను ఉల్లంఘించడంలోనూ ప్రభుత్వాధికారుల నేరపూరిత బాధ్యతను నిరూపించడానికి ఈ నివేదికలు ప్రయత్నిస్తాయి. ఈ నివేదికలు మూడు ముఖ్యమైన విధులు నిర్వర్తించాయని అంకితా పాండే వివరించారు. మొదటిది-- ప్రజల జ్ఞాపకాలను చట్టపరంగా ఉపయోగపడే ఆధారాలుగా మార్చాయి. నిజ నిర్ధారణ సంఘాలు ప్రజల వాంగ్మూలాలను క్రమబద్ధీకరించి, ధ్రువీకరించి ఒక నివేదిక రూపంలో భద్రపరిచాయి. తద్వారా వాటిని న్యాయస్థానాలు అంగీకరించేలా చేశాయి; రెండోది-- సంఘటనల పూర్వాపరాల చరిత్రను సవివరంగా నమోదు చేయడం; మూడోది-- పోలీసు రికార్డులు, పరిపాలనా పరమైన పత్రాలు, నివేదికలలోని లోపాలను గుర్తించడం, పరస్పర విరుద్ధ విషయాలను ఎత్తిచూపడం, తద్వారా వాస్తవాలను తారుమారు చేసిన రికార్డులను బయటపెట్టడం. అధికారిక కథనాలను నిరాకరించి, వాటిలోని అసంగతాలు, పరస్పర వైరుధ్యాలను బహిర్గతం చేసి, తద్వారా ప్రజల, పత్రికల దృష్టిలో వాటి విశ్వసనీయతను ప్రభావదాయకంగా ప్రశ్నించడమే ఈ 'నిజ నిర్ధారణ' నివేదికల లక్ష్యం. ప్రభుత్వం పాల్పడిన తప్పుడు పనులపై అవి వెలుగులు ప్రసరించాయి. ప్రభుత్వాధికారుల పక్షపాతాలు, పాక్షికాభిప్రాయాలను అవి బాహాటపరిచాయి.

ఈ పౌరహక్కుల సంఘాల కార్యకర్తలు అందరూ స్వచ్ఛంద సేవకులే. రాజ్యాంగ స్ఫూర్తితో సముదాత్త ఆశయాల సాధనకు అంకితమై సమాజ శ్రేయస్సుకు నిస్వార్థంగా శ్రమిస్తున్న ఉదాత్త వ్యక్తులు. విదేశీ, కార్పొరేట్ నిధులు ఏ విధంగానూ తీసుకోరు. సమాజ దురభిప్రాయాలు, ప్రభుత్వాల వ్యతిరేకత నెదుర్కొంటూ అవిరామంగా, అవిశ్రాంతంగా పనిచేస్తున్న నిజమైన ప్రజా సేవకులు. బాహ్య ఒత్తిళ్లతో పాటు ఒక అంతర్గత సవాల్‌ను కూడా వారు ఎదుర్కొన్నారు: రాజ్యం పట్ల విమర్శనాత్మక వైఖరిని పాటిస్తూ అదే సమయంలో రాజకీయ పక్షాల ప్రభావం లేకుండా స్వతంత్రంగా వ్యవహరించడం. దీనితో పాటు జెండర్ న్యాయానికి సంబంధించిన ప్రశ్న కూడా వారిని వెంటాడింది. పీయూడీఆర్, ఏపీసీఎల్‌సీ ప్రముఖ కార్యకర్తల్లో పలువురు మహిళలు ఉన్నారు. పౌరులకు వ్యతిరేకంగా రాజ్య వ్యవస్థ పాల్పడుతున్న హింసాత్మక కార్యకలాపాలపైనే హక్కుల సంఘాలు తమ దృష్టిని కేంద్రీకరించాలని వారి పురుష సహచరుల వాదన.. మహిళా కార్యకర్తలు వారితో ఏకీభవించడం లేదు. కుటుంబ జీవిత పరిధిలో చోటు చేసుకుంటున్న హింస గురించి కూడా హక్కుల సంఘాలు పట్టించుకోవాలనేది మహిళా ఉద్యమకారుల వాదన. ప్రజాస్వామిక హక్కుల విస్తృత చట్రంలో ఒక ప్రధాన భాగంగా మహిళా హక్కులను అంతిమంగా హక్కుల సంఘాలు అంగీకరించాయి. పౌరహక్కుల ఉద్యమంలో పనిచేస్తున్న వారిలో విద్యావేత్తలు, పాత్రికేయులు, న్యాయవాదులు ప్రధానంగా ఉన్నారని అంకితా పాండే పేర్కొన్నారు. వేతన జీవులు అయిన ఈ మధ్యతరగతి విద్యావంతులు తమ మాతృదేశాన్ని మరింత న్యాయమైన, మానవీయ సమాజంగా రూపొందించేందుకు అంకితమైన ఆదర్శవాదులు. భారత రాజ్య వ్యవస్థ అభియోగాల మేరకు సుదీర్ఘకాలం జైలు నిర్బంధంలో ఉన్న న్యాయవాది, హక్కుల కార్యకర్త సుధా భరద్వాజ్ అభిప్రాయాన్ని పాండే తన పుస్తకంలో ఉటంకించారు: 'నేను జైలులో మూడు సంవత్సరాలు గడిపాను. నా జైలు జీవితం చాలా బాధాకరంగా ఉన్నదనడంలో సందేహమేమీ లేదు. అయితే నాకంటే దురదృష్టవంతులు చాలామంది ఉన్నారు. వారి దుస్థితికి రోదించాను. నా హృదయం ద్రవించింది. మీరు అటువంటి దుష్కర పరిస్థితుల్లో ఉన్నప్పుడు మీ గురించి మీరు బాధపడడం కష్టం. బాధల్లో ఉన్న ఇతరులకు మీరు సహాయం చేయాల్సి ఉంటుంది.' కీర్తిశేషుడు సీవీ సుబ్బారావు (1953--94)దీ ఇటువంటి మానవీయ స్వభావమే. పీయూడీఆర్ కార్యకలాపాల్లో ఆయన చాలా సంవత్సరాల పాటు కీలకపాత్ర వహించారు. 1984లో సిక్కుల ఊచకోతపై పీయూడీఆర్ నివేదిక 'హు ఆర్ ది గిల్టీ'తో అంకిత పుస్తకం ప్రారంభమైనా సుబ్బారావు గురించి ఆమె ప్రస్తావించలేదు. ఆ నివేదిక ప్రధాన రచయిత సుబ్బారావే. అంకితా పాండే కథనంలో సుబ్బారావు ప్రస్తావన లేకపోవడాన్ని ఆమె తప్పుగా భావించలేము. ఎందుకంటే ఇతరుల కోసం తాను చేసిన పనిని ఆయన ఎప్పుడూ ఏ విధంగానూ చెప్పుకునేవారు కాదు. పీయూడీఆర్ కృషిలో తన ప్రమేయం గురించిన ప్రస్తావన రావడాన్ని ఆయన నిరాకరించేవారు. సుబ్బారావును ప్రత్యక్షంగా కలిసి,

# ఆదివాసీ పల్లెల్లోకి నల్లా ఎలా వచ్చింది?

ఆ ఊరులో విద్యుత్తు లేదు, రహదారీ లేదు, అంగన్‌వాడీ లేదు. కానీ... ఇంటి ముందే నల్లా ఉన్నది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం అశ్వాపురంపాడు గిరిజన ఆవాసంలో మేం ఫీల్డ్ విజిట్ చేస్తున్నాం. దట్టమైన అటవీ ప్రాంతంలోని ఆ పల్లెలో 30 కుటుంబాలకు చెందిన 125 మంది గుత్తికోయ ఆదివాసీలు నివసిస్తున్నారు. 'మాకు కరెంట్ లేదు... రహదారి లేదు... మా పిల్లలకు అంగన్‌వాడీ బడి కూడా లేదు...' అని ఒక మహిళ తన బాధలను చెప్పింది. తాగునీరు ఉన్నదా? అని అడిగాం. అప్పుడే ఒక యువకుడు ముందుకొచ్చాడు. 'నీళ్లకు లోటులేదు... వాటి వల్లనే మేం ఈ మాత్రం జీవిస్తున్నాం' అని తెలిపాడు. ఆ మాట మమ్మల్ని ఒక్క క్షణం ఆపింది. మీకు నీళ్లు ఎలా వస్తున్నాయి? అని అడిగాం. అతను పక్కనే ఉన్న నల్లాను చూపించాడు. మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నాయని తెలిపాడు.

మారుమూల గిరిజన పల్లెలో కూడా మిషన్ భగీరథ పైపుల ద్వారా ప్రతి ఇంటికీ రోజుకు రెండుసార్లు నీళ్లు వస్తున్నాయి. అడవిలో మిగిలిన అన్ని చీకట్ల మధ్య ఆ చిన్న నల్లా ఒక పెద్ద వెలుగులా అనిపించింది. ఎందుకంటే... తాగునీరు అంటే దాహం తీర్చే నీరు మాత్రమే కాదు. అది ఆరోగ్యం, అది సమయం. అది మహిళల శ్రమకు విముక్తి. అది పిల్లల బాల్యం. అది ఒక కుటుంబం తన గౌరవంతో జీవించే అవకాశం. తెలంగాణలోని అనేక మారుమూల, గిరిజన ప్రాంతాల్లో తాగునీటి కోసం మహిళలు, పిల్లలు కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లాల్సిన పరిస్థితులు ఉండేవి. కొన్ని చోట్ల బావులు, వాగులు, చెలిమెలే ఆధారం. వేసవిలో అవి ఎండిపోతే పరిస్థితి మరింత దారుణంగా మారేది. నీరు దొరికినా అది తప్పనిసరిగా సురక్షితమైన నీరు అవుతుందనే నమ్మకం ఉండదు. వాగుల్లో ప్రవహించే నీటిలోనే పశువులు తిరుగుతుంటాయి. అదే నీటిని ప్రజలు వడకట్టుకుని, మరిగించి లేదా కొన్నిసార్లు ఎలాంటి శుద్ధి లేకుండానే తాగాల్సి వచ్చేది. నీటి కోసం వెళ్లే ప్రతి ప్రయాణమూ అంటే ఒక మహిళకు గంటల సమయం. ఆమె ఆ సమయాన్ని కోల్పోతే కుటుంబ ఆదాయానికి, పిల్లల చదువుకు, తన ఆరోగ్యానికి నష్టం. అందుకే ఇంటి ముందుకు వచ్చే సురక్షితమైన నీటి నల్లా ఒక మౌలిక సదుపాయం మాత్రమే కాదు, సామాజిక మార్పుకు ఒక తొలి అడుగు.



తెలంగాణ ఏర్పడిన తర్వాత గ్రామీణ ప్రాంతాలకు సురక్షితమైన, స్థిరమైన పైపుల తాగునీటిని అందించేందుకు భారీ స్థాయిలో మిషన్ భగీరథ పథకాన్ని నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీకారం చుట్టారు. 2016 ఆగస్టు 7న ప్రధానమంత్రి నరేంద్రమోదీని ముఖ్య అతిథిగా ఆహ్వానించి, మెదక్ జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని కోమటిబండలో మిషన్ భగీరథను అధికారికంగా ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి వ్యక్తికీ రోజుకు 100 లీటర్ల చొప్పున శుద్ధి చేసిన నీటిని అందించడం, ప్రతి ఇంటికీ నల్లా కనెక్షన్ ఇవ్వడం దీని ప్రధాన లక్ష్యాల్లో ఉన్నాయి. ఈ ప్రాజెక్టు కోసం కృష్ణా, గోదావరి నదీ పరీవాహక ప్రాంతాలు, వాటి ఉపనదులు, ప్రధాన జలాశయాలను నీటి వనరులుగా ఉపయోగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ మిషన్ భగీరథ వెబ్‌సైట్ ప్రకారం ప్రస్తుతం ప్రాజెక్టు పరిధిలో 23,861 గ్రామీణ ఆవాసాలు, 54.61 లక్షల గ్రామీణ గృహాలు ఉన్నాయి. మొత్తం పైపులైన్ నెట్‌వర్క్ సుమారు 1.50 లక్షల కిలోమీటర్లు. 2021 తెలంగాణ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్ ప్రకారం రాష్ట్రంలోని 24,028 గ్రామీణ ఆవాసాలు మిషన్ భగీరథ ద్వారా పైపుల నీటి సరఫరా పరిధిలోకి వచ్చాయి.

ప్రభుత్వ గణాంకాలు ప్రకారం మిషన్ భగీరథ ద్వారా 2023–24లో 23,960 హ్యాబిటేషన్లను కవర్ చేసింది. ఇదేమీ ఒక చిన్న నీటి పథకం కాదు. ఒక రాష్ట్రం మొత్తాన్ని నల్లాలతో అనుసంధానించాలనే అరుదైన భారీ ప్రయత్నం. అడవుల్లోని ఆవాసాలకు నీరు చేరడం... అంత సులభం కాదు.

మారుమూల గిరిజన ఆవాసాలకు పైపులు వేయడం మైదాన ప్రాంత గ్రామాలకు చేసినంత సులభం కాదు. కొండలు, అడవులు. వాగులు. రోడ్లు లేని మార్గాలు. చిన్న ఆవాసాలు. కొన్నిచోట్ల ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానం చేయడం సాధ్యం కాకపోవడంతో ప్రత్యామ్నాయ నీటి వనరులు, స్థానిక నీటి సరఫరా వ్యవస్థలు అవసరమవుతున్నాయి. 2020లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చెర్ల మండలంలోని రాళ్లాపురం గుత్తికోయ ఆవాసానికి మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నల్లా నీరు అందడం ప్రత్యేకంగా వార్తల్లోకి వచ్చింది. ఆ సమయంలో ఆ ఆవాసాన్ని రాష్ట్రంలో పైపుల తాగునీరు పొందిన తొలి గుత్తికోయ ఆవాసంగా పేర్కొన్నారు. అదే సమయంలో మరో అసంపూర్ణ కథను కూడా ఉన్నది. అశ్వాపురంపాడులో ప్రాథమిక పాఠశాల గానీ, అంగన్‌వాడీ కేంద్రం గానీ లేదు. దీంతో అక్కడి 25 మంది చిన్నారులు ప్రాథమిక విద్యకు, పౌష్టికాహారానికి దూరమవుతున్నారు. అభివృద్ధి ఒకేసారి అన్ని తలుపుల్ని తట్టలేదు. ఇది మన ప్రభుత్వాలకూ, అధికార వ్యవస్థకూ ఒక ముఖ్యమైన పాఠం. ఒక గిరిజన ఆవాసానికి నీరు అందించడం గొప్ప విషయం. కానీ అదే కుటుంబం రాత్రిపూట చీకట్లో ఉంటే? పిల్లలు బడికి వెళ్లడానికి రహదారి లేక ఇబ్బంది పడితే? చిన్నారులకు అంగన్‌వాడీ లేకపోతే? అప్పుడు నీటి నల్లా ఒక మంచి ప్రారంభం మాత్రమే. సంపూర్ణ అభివృద్ధి కాదు. మిషన్ భగీరథలాంటి భారీ పైపుల నీటి వ్యవస్థలను నిర్మించడం ఒక దశ. వాటిని నిరంతరం పనిచేసేలా చేయడం మరో పెద్ద బాధ్యత. ప్రభుత్వాలు దశల వారీగా అభివృద్ధిని కొనసాగించాలి. ప్రభుత్వం విద్యుత్తు, రహదారి, అంగన్‌వాడీ ఏర్పాటుపై దృష్టి సారించాలి.

2026 మార్చిలో ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లోనే 141 ఆవాసాలను తాగునీటి కొరతకు గురయ్యే ప్రాంతాలుగా అధికారులు గుర్తించినట్టు నివేదికలు చెప్తున్నాయి. పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో కొన్ని గిరిజన ప్రాంతాల్లో వాగులు, చిన్న నీటి ప్రవాహాలు ఎండిపోయే దుస్థితిని మా ఫీల్డ్ విజిట్‌లో గుర్తించాం. అందువల్ల ఇంటికి నీరు రావడం మాత్రమే కాదు... రానున్న రోజుల్లో కూడా అదే నీరు రావాలంటే అడవులు, వాగులు, చెరువులు, భూగర్భ జలాలను కాపాడుకోవాలి. 'నీళ్లకు లోటులేదు... వాటి వల్లనే ఈ మాత్రం జీవిస్తున్నాం' అని అశ్వాపురంపాడు యువకుడు అన్నపుడు తాగునీరు లేని కుటుంబ జీవితం ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఒక మహిళ భుజాలపై మోసిన కుండలో కేవలం నీరు ఉండదు. ఆమె నడిచిన కిలోమీటర్లు ఉంటాయి. ఆమె కోల్పోయిన సమయం ఉంటుంది. ఆమె శరీరంపై పడిన శ్రమ ఉంటుంది. కొన్నిసార్లు... ఆ నీటితో వచ్చిన అనారోగ్యం కూడా ఉంటుంది. అందుకే ఇంటి ముందు ఒక నల్లా కనిపించినప్పుడు... ఒక కుటుంబానికి దక్కిన ఆరోగ్యం. ఒక పల్లెకు వచ్చిన గౌరవం. అభివృద్ధి అంటే భారీ నిర్మాణాలు మాత్రమే కాదు. మనిషి ఇంటి ముందుకు చేరిన చిన్న సౌకర్యమే... నిజమైన అభివృద్ధికి కొలమానం.

# ఓబీసీలకు మరో పోరాటం తప్పదు!

భారతదేశంలో అసమానత గురించి మాట్లాడినప్పుడల్లా పేదరికం, నిరుద్యోగం, ఆదాయం వంటి అంశాలే ఎక్కువగా చర్చకు వస్తాయి. కానీ అంతకంటే ముఖ్యమైన ప్రశ్నలు వేరే ఉన్నాయి. దేశ సంపద ఎవరి చేతుల్లో ఉంది? పెద్ద వ్యాపారాలు, ప్రైవేటు విద్యాసంస్థలు, ఆసుపత్రులు, మీడియా సంస్థలు ఎవరి ఆధీనంలో ఉన్నాయి? భారీ మైనింగ్, రోడ్లు, విద్యుత్, రక్షణ, సాగునీటి కాంట్రాక్టులు ఎవరికి దక్కుతున్నా యి? సుప్రీంకోర్టు, హైకోర్టులు, విశ్వవిద్యాలయాలు, కేంద్ర ప్రభుత్వ అత్యున్నత అధికార పదవుల్లో ఎవరి ప్రాతినిధ్యం ఎంత?-- ఈ అంశాలు పెద్దగా చర్చకు రావటం లేదు. దేశంలోని అత్యంత ధనికులైన ఒక శాతం మంది దాదాపు 40శాతం సంపదను కలిగి ఉండగా, దిగువన ఉన్న 50శాతం ప్రజల చేతుల్లో కేవలం 3శాతం సంపద మాత్రమే ఉన్నది. కానీ ఈ ఆర్థిక అసమానతకు సామాజిక రూపం ఏమిటో సమగ్ర సమాచారం లేదు. సంపదలో ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీలు, ఇతర సామాజిక వర్గాల వాటా ఎంత? అవకాశాల్లో వారి శాతం ఎంత? అధికార వ్యవస్థల్లో ఎవరు ముందున్నారు? ఎవరు వెనుకబడ్డారు? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పగలిగేదే నిజమైన కులగణన. అందుకే కులగణనను కేవలం 'ఎవరు ఏ కులానికి చెందినవారు? వారి మొత్తం జనాభా ఎంత?' అనే ఫక్తు సంఖ్యగా చూడటం పొరపాటు. సమగ్ర సామాజిక, ఆర్థిక ప్రాతిపదిక దృష్టితో చేపట్టే కులగణనే భారత సమాజానికి ఒక ఎక్స్‌రేలా ఉపయోగపడుతుంది. ఈ అంశాన్ని గత కొన్నేళ్లుగా రాహుల్‌గాంధీ జాతీయ రాజకీయ చర్చలోకి తెచ్చారు. కుల గణనను కేవలం జనాభా లెక్కల అంశంగా కాకుండా ప్రాతినిధ్యం, అవకాశాలు, అధికారంలో వాటా అనే ప్రశ్నగా ఆయన నిలబెట్టారు. దేశ జనాభాలో ఓబీసీలు, దళితులు, ఆదివాసీలు ఎంతమంది? ప్రభుత్వంలో, ఉన్నత విద్యలో, న్యాయవ్యవస్థలో, మీడియా, కార్పొరేట్ రంగాల్లో వారి వాటా ఎంత? అనే ప్రశ్నలను ఆయన పదేపదే సంధిస్తున్నారు. 'దేశానికి ఎక్స్‌రే అవసరం' అన్న రాహుల్‌గాంధీ వాదన వెనకున్న భావన సరిగ్గా ఇదే. రాహుల్‌గాంధీ నిరంతరంగా కులగణన అవసరాన్ని నొక్కివక్కాణించడంతోపాటు, బిహార్, తెలంగాణ రాష్ట్రాలు కుల ఆధారిత సర్వేలు నిర్వహించడంతో రాబోయే జనగణనలో కులగణన చేపడతానని మోదీ ప్రభుత్వం ప్రకటించాల్సి వచ్చింది. అప్పటివరకూ కులగణనపై వ్యతిరేక వైఖరితో ఉన్న బీజేపీ తీసుకున్న 'యూటర్న్' ఇది. ఆనాడు బిహార్‌లోని ఓబీసీ--ఈబీసీ ఓటర్లను ఆకర్షించడం కూడా బీజేపీ నిర్ణయం వెనక రాజకీయ కారణాల్లో ఒకటి కావచ్చు.



తెలంగాణలో సర్వేకు ముందుగా వివిధ సామాజిక వర్గాలు, సంఘాలు, నిపుణులు, సంబంధిత వర్గాలతో విస్తృతంగా సంప్రదింపులు జరిగాయి. ఏ ప్రశ్నలు అడగాలి? ఏయే సామాజిక--ఆర్థిక అంశాలను నమోదు చేయాలి? కుల గుర్తింపును ఎలా నమోదు చేయాలి? అనే విషయాలపై సూచనలు తీసుకున్నారు. ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన గెజిట్లలో ఉన్న కులాల జాబితాలను ఆధారంగా తీసుకుని వాటిని పద్ధతిగా వర్గీకరించారు. ప్రతి కులానికి ఒక ప్రత్యేక కోడ్ కేటాయించారు. ఒకే కులానికి ప్రాంతాల వారీగా వాడే వేర్వేరు పేర్లు, ఉపకులాల పేర్లు, స్థానిక పేర్లు, సమానార్థక పేర్లను గుర్తించి అవన్నీ సంబంధిత కులానికి కేటాయించిన అదే కోడ్ కిందకు వచ్చేలా వ్యవస్థ రూపొందిం చారు. ఉదాహరణకు రజక, చాకలి, వన్నార్ వంటి వేర్వేరు పేర్లు ఒకే సామాజిక వర్గానికి సంబంధించినవిగా గుర్తించినప్పుడు అవి వేర్వేరు లెక్కలుగా విడిపోకుండా ఒకే ప్రామాణిక కోడ్ కింద నమోదయ్యేలా చేశారు. తెలంగాణలో సేకరించిన డేటాను కేవలం జనాభా లెక్కలుగా కాకుండా విద్య, ఉపాధి, జీవనోపాధి, ఆస్తులు, వ్యాపార యాజమాన్యం, సామాజిక స్థితి, ప్రాతినిధ్యం వంటి సూచికలతో విశ్లేషించారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి అధ్యక్షతన నిపుణుల కమిటీ ఈ విశ్లేషణను చేపట్టి నివేదికను విడుదల చేసింది. 2026 ఆగస్టు 14న కేంద్రం విడుదల చేసిన సెన్సెస్ 2027 షెడ్యూలులోని కులం ప్రశ్న రూపకల్పనలోనే ప్రధాన సమస్య (లోపం) ఉంది. ఎస్సీ, ఎస్టీల విషయంలో అధికారికంగా గుర్తించిన జాబితాల ఆధారంగా క్రమబద్ధమైన వర్గీకరణకు అవకాశం ఉండగా, ఓబీసీలూ ఇతర కులాల విషయంలో మాత్రం వ్యక్తి చెప్పిన కులం పేరును ఓపెన్ టెక్స్ట్‌గా నమోదు చేసే విధానాన్ని ప్రతిపాదించారు. ఇది ఓబీసీలకు అన్యాయం చేసే కపట నాటకంగా కనిపిస్తున్నది. 2011 సామాజిక, ఆర్థిక కుల సర్వేలో 46 లక్షలకు పైగా వేర్వేరు కులాలు నమోదు కావడం ఇందుకు ఉదాహరణ. భారతదేశంలో 46 లక్షల కులాలు లేవు. ఒకే కులం వేర్వేరు పేర్లతో, ఉపకులాల పేర్లతో, ప్రాంతీయ పేర్లతో, సమానార్థక పేర్లతో నమోదు కావడంతో లెక్కలు విపరీతంగా చీలిపోయాయి. ఈ సమస్య కేంద్ర ప్రభుత్వానికి తెలియదని అనుకోవడానికి లేదు. 2021లో సుప్రీంకోర్టుకు కేంద్రం స్వయంగా ఇదే సమస్యలను వివరించింది. గత అనుభవంలో ఏ లోపాలు వచ్చాయో ప్రభుత్వానికి తెలుసు. వాటికి పరిష్కారం ఏమిటో కూడా తెలుసు. సామాజిక వర్గం, కులం రెండింటినీ విడిగా నమోదు చేయాలి (బీసీ--యాదవ మాదిరి). రాష్ట్రాలవారీగా అధికారికంగా గుర్తించిన కుల జాబితాలను ఉపయోగించాలి. ఒకే కులానికి ఉన్న వేర్వేరు పేర్లు, ఉపకులాలు, ప్రాంతీయ పేర్లను ఒకే కోడ్ కింద నమోదు చేయాలి. జాబితాలో లేని పేర్లకే స్వేచ్ఛగా నమోదు చేసే అవకాశం (ఓపెన్ టెక్స్ట్‌గా) ఇవ్వాలి. ఓబీసీల కులాలను సరైన జాబితాలు, కోడ్‌లు లేకుండా నమోదు చేస్తే ఒకే కులం వేర్వేరు పేర్లతో చీలిపోవచ్చు. అప్పుడు ఆ కులం జనాభా, దాని సామాజిక స్థితి, విద్య, ఉద్యోగాల్లో దాని ప్రాతినిధ్యం స్పష్టంగా తేలవు. ఇది తర్వాత పెద్ద సమస్యగా మారుతుంది. రిజర్వేషన్లు, ప్రాతినిధ్యం, సంక్షేమ విధానాల విషయంలో కోర్టులు నమ్మదగిన గణాంకాలను కోరుతున్నాయి. కానీ ఈ కులగణన పద్ధతి ఆదిలోనే బలహీనంగా ఉంటే విశ్వసనీయమైన డేటా ఎలా వస్తుంది? అప్పుడు నష్టపోయేది ఓబీసీలే! అందుకే కులగణన చేస్తామని కేంద్రం ప్రకటించడంతో ఓబీసీల పోరాటం ముగిసిపోలేదు. అసలైన రెండోదశ పోరాటం ఆవశ్యకత ఇప్పుడు ఎంతగానో ఉన్నది. కేవలం కులగణన జరగడం మాత్రమే కాదు. అది సరైన పద్ధతిలో సమగ్రంగా జరగాలి. ఎన్నికల సమయంలో ఓబీసీలను హిందూ ఐక్యత పేరుతో బీజేపీ తన రాజకీయ వ్యూహంలో భాగం చేస్తున్నది. కానీ అదే ఓబీసీలు విద్య, ఉద్యోగాలు, రిజర్వేషన్లు, అధికారంలో ప్రాతినిధ్యం, వనరుల్లో వాటా గురించి ప్రశ్నిస్తే మాత్రం కపటత్వంతో కూడిన కొత్త షరతులను ముందుకు తెస్తున్నది. ఓబీసీ రిజర్వేషన్ల ప్రయోజనాలు అన్ని వర్గాలకు సమానంగా అందుతున్నాయా, అత్యంత వెనుకబడిన వర్గాలకు న్యాయం జరుగుతోందా అన్నది పరిశీలించేందుకు రోహిణి కమిషన్ ఏర్పాటైంది. ఈ కమిషన్ తన నివేదికను 2023లో సమర్పించినా అది ఇప్పటికీ బహిరంగ చర్చకు రాలేదు. ఓబీసీలలో అంతర్గత అసమానతలపై ప్రభుత్వం స్వయంగా అధ్యయనం చేయించి ఆ ఫలితాలను ప్రజల ముందుకు తీసుకురాకపోవడం అనేక ప్రశ్నలకు, అనుమానాలకు దారితీస్తోంది. ఇంతకాలం కులగణన కోసం పోరాడిన ఓబీసీలు కేవలం జనాభా శాతం గణనతో సంతృప్తిచెంది మౌనంగా ఉంటే భవిష్యత్‌లో సామాజిక న్యాయం పొందలేరు. వారి సంఖ్య సరిగ్గా లెక్కించడంతోపాటు వారి సామాజిక, ఆర్థిక స్థితి దేశం ముందుకు స్పష్టంగా రావాలి. అప్పుడే ఆ గణాంకాల ఆధారంగా విద్య, ఉద్యోగాలు, ప్రాతినిధ్యం, అవకాశాల్లో తమ సముచిత వాటా, న్యాయం

# దళిత సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా మెంటేపల్లి చిన్నపాగా రాములు

- ఏకగ్రీవంగా ఎన్నికైన మెంటేపల్లి రాములు
- దళిత సర్పంచుల హక్కుల కోసం సంఘటిత పోరాటమే లక్ష్యం
- గ్రామాల అభివృద్ధి, సర్పంచుల సమస్యల పరిష్కారమే ప్రాధాన్యం
- దళిత సర్పంచుల గొంతుకగా నిలుస్తా
- సర్పంచులందరికీ వెన్నంటే ఉంటా,సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- వనపర్తి మండలం మెంటేపల్లి గ్రామ సర్పంచ్‌కు కీలక బాధ్యతలు

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 20 మీ వార్త

వనపర్తి జిల్లా న్యూస్ : రాష్ట్ర దళిత సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా వనపర్తి మండలం మెంటేపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ మెంటేపల్లి చిన్నపాగా రాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్రంలోని దళిత సర్పంచులంతా ఏకాభిప్రాయంతో తనను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నుకోవడం పట్ల రాములు హర్షం వ్యక్తం చేశారు. తనపై నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యతను అప్పగించిన సర్పంచులందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా రాములు మాట్లాడుతూ...**

తన రాజకీయ, ప్రజా జీవితంలో తనకు అండగా నిలుస్తున్న వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి జి.చిన్నారెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి సహకారం, ప్రోత్సాహం తనకు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.వారి చల్లని దీవెనలు, ఆశీర్వాదాలు తనపై ఎల్లప్పుడూ ఉండాలని, వారి ఆశీస్సులతో భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన బాధ్యతలు చేపట్టి ప్రజలకు, సర్పంచులకు సేవ చేసే అవకాశం లభించాలని రాములు ఆకాంక్షించారు.

**సర్పంచుల సమస్యల పరిష్కారమే లక్ష్యం...**

రాష్ట్ర దళిత సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో రాష్ట్రంలోని దళిత సర్పంచుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని రాములు హామీ ఇచ్చారు. సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను సంఘటితంగా ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు.నన్ను ఎన్నుకున్న సర్పంచులందరికీ నేను ఎల్లప్పుడూ వెన్నంటే ఉంటాను. వారి సమస్య ఏదైనా నా దృష్టికి తీసుకువస్తే పరిష్కారం కోసం నా వంతు ప్రయత్నం చేస్తాను. సర్పంచుల ఐక్యత, గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తాను" అని రాములు పేర్కొన్నారు.

**నమ్మకం ఉంచిన సర్పంచులకు కృతజ్ఞతలు...**

తనను రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న సర్పంచులందరికీ రాములు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను పదవిగా కాకుండా ఒక బాధ్యతగా, సేవ చేసే అవకాశంగా భావిస్తున్నానని చెప్పారు.
గ్రామస్థాయిలో ప్రజలకు అత్యంత దగ్గరగా పనిచేసే ప్రజా ప్రతినిధులుగా సర్పంచులకు అనేక బాధ్యతలు ఉంటాయని, వారి సమస్యలు పరిష్కారమయ్యేలా సంఘం తరపున అవసరమైన చర్యలు తీసుకోవడానికి కృషి చేస్తానని తెలిపారు.

**ఆశీర్వాదాలతో మరిన్ని సేవా అవకాశాలు రావాలి...**

తనపై విశ్వాసం ఉంచిన ప్రజాప్రతినిధులు, నాయకులు, సర్పంచుల సహకారంతో ముందుకు సాగుతానని రాములు తెలిపారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, శివసేనారెడ్డి, జి.చిన్నారెడ్డి తదితర నాయకుల ఆశీస్సులు తనకు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు, బాధ్యతలు చేపట్టే అవకాశం



లభిస్తే వాటిని కూడా ప్రజాసేవకే వినియోగిస్తానని రాములు ఆకాంక్షించారు. దళిత సర్పంచుల సంఘాన్ని మరింత బలోపేతం చేసి, సర్పంచుల ఐక్యతకు కృషి చేయడమే తన ముందున్న ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

**నన్ను ఎన్నుకున్న ప్రతి సర్పంచ్‌కు నేను రుణపడి ఉంటాను...**

రాష్ట్ర అధ్యక్షుడిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సర్పంచులందరికీ మరోసారి కృతజ్ఞతలు తెలుపుతూ వారి నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తానని మెంటేపల్లి చిన్నపాగా రాములు హామీ ఇచ్చారు. సర్పంచుల కోసం అందుబాటులో ఉండటం, వారి సమస్యలపై స్పందించడం, వారి హక్కులు మరియు గ్రామాల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేయడమే తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు....

# 18 ఏళ్ల సమస్యకు పరిష్కారం... 23వ వార్డులో మళ్లీ జలధార!

- కాలం చెల్లిన బోర్‌కు కొత్త మోటారు
- ప్రజల సమస్యను తన సమస్యగా భావించిన కౌన్సిలర్
- ప్రజల దాహార్తి తీర్చేందుకు ముందడుగు
- వార్డులో సమస్య ఏదైనా...నేనున్నా
- కౌన్సిలర్ పలుస శ్రీధర్‌గౌడ్‌కు వార్డువాసుల కృతజ్ఞతలు

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 20 మీ వార్త

వనపర్తి టౌన్ న్యూస్ : ప్రజల సమస్యను తన సమస్యగా భావిస్తూ.. వార్డులో ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటూ పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న 23వ వార్డు కౌన్సిలర్ పలుస శ్రీధర్‌గౌడ్ మరో సమస్యకు పరిష్కారం చూపించారు. సుమారు 18 ఏళ్లుగా పనిచేయకుండా ఉన్న బోర్‌ను గుర్తించి మరమ్మతులు చేయించడంతో పాటు కొత్త మోటారు ఏర్పాటు చేసి వినియోగంలోకి తీసుకువచ్చారు.ఏళ్ల తరబడి నిరుపయోగంగా ఉన్న బోర్ పునరుద్ధరణతో స్థానికులకు నీటి సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. కొత్త మోటారును ఏర్పాటు చేసిన అనంతరం బోర్‌ను ప్రారంభించగా నీరు రావడంతో వార్డువాసులు ఆనందం వ్యక్తం చేశారు.ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ, వార్డులో సమస్యలు ఎదురైనప్పుడు సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు స్థానికులు తెలిపారు. పదవిని కేవలం



హోదాగా కాకుండా ప్రజలకు సేవ చేసే బాధ్యతగా భావిస్తూ శ్రీధర్‌గౌడ్ పనిచేస్తున్నారని వారు పేర్కొన్నారు.

**ప్రజలే ప్రథమ ప్రాధాన్యం...**

వార్డులో తాగునీరు, పారిశుధ్యం, డ్రైనేజీ, వీధిదీపాలు, రహదారులు తదితర సమస్యలు తన దృష్టికి వచ్చిన వెంటనే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని కౌన్సిలర్ పలుస శ్రీధర్‌గౌడ్ తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా నిరంతరం పనిచేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.

**18 ఏళ్ల నిరీక్షణకు తెర...**

దాదాపు 18 ఏళ్లుగా బోర్ పనిచేయకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వార్డువాసులకు కొత్త మోటారు ఏర్పాటు చేయడంతో సమస్యకు పరిష్కారం లభించింది. "వార్డులో ఎలాంటి సమస్య వచ్చినా



నిరంతరం నేనున్నాను. ప్రజల సమస్యను నా సమస్యగా భావించి పరిష్కారం కోసం పనిచేస్తాను" అనే విధంగా కౌన్సిలర్ శ్రీధర్‌గౌడ్ ముందుకు సాగుతున్నారని స్థానికులు తెలిపారు.బోర్ పునరుద్ధరణతో నీటి సమస్యకు ఉపశమనం లభించడంపై వార్డువాసులు కౌన్సిలర్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

**ప్రజల మధ్యే... ప్రజల కోసం... కౌన్సిలర్...**

23వ వార్డులో ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న కౌన్సిలర్ పలుస శ్రీధర్‌గౌడ్‌కు స్థానికుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. ప్రజల సమస్యే తన సమస్యగా భావిస్తూ.వార్డు అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ప్రజాప్రతినిధిగా, ప్రజల వ్యక్తి శ్రీధర్‌గౌడ్ సేవలను వార్డు ప్రజలు, స్థానికులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో, రాము, కాలనీవాసులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

## రామంతాపూర్ గణేష్ మండపాల వద్ద అన్నదానంలో పాల్గొన్న కంది శ్రవణ్ కుమార్ రెడ్డి



రామంతాపూర్, సెప్టెంబర్ 20 ( మన మీ వార్త):

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రామంతాపూర్‌లోని పలు వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. వినాయక యూత్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కమిటీ సభ్యులు వారికి శాలువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్, వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షుడు నామ్ రాజిరెడ్డి, హబ్సిగూడ డివిజన్ కో-ఆర్డినేటర్ మహమ్మద్ తౌఫిక్,





రామంతాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ కాలనీలకు చెందిన ప్రజలు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం రామంతాపూర్‌లోని ఎస్‌జీ యూత్ అసోసియేషన్, శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యుల ఆహ్వానం మేరకు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కమిటీ సభ్యులు ఆయనకు శాలువా కప్పి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ

శివ్వంపేట మీ వార్త ప్రతినిధి సెప్టెంబర్ (19):

శివ్వంపేట మండల చిన్న గొట్టిముక్కల గ్రామ నివాసుడు వడ్ల సుదర్శన్ చారి అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎంపీపీకల్లూరి హరిక్రిష్ణ వారి సొంత నిధుల నుండి ఆర్థిక సహాయం రూ.5000.ఐదు వేల రూపాయలు మృతుని కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నారాయణరావు ఉప సర్పంచ్ పాపయ్య చారి ఎక్స్ సర్పంచ్ బాలామణి నరేందర్, యాదగిరిరావు బిక్షపతి రావు రామచంద్రావు పట్నం కృష్ణయ్య,బి.కిషన్ నాయక్,ఎక్స్ ఎంపీటీసీ దశరథ్,శంకర్ గౌడ్,జాఫర్ బిక్షపతి చారి,ప్రభు చారి ప్రకాశం చారి,పి శ్రీను సలీం నరహరి,రమేష్,పెంటయ్య సిహెచ్ లక్ష్మయ్య,చిట్టి కాళిదాస్ సిహెచ్ నగేష గ్రామ బిఆర్ఎస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి ప్రత్యేక చొరవతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సమస్యకు పరిష్కారం

రామంతాపూర్, సెప్టెంబర్ 20 ( మన మీ వార్త):

రామంతాపూర్ డివిజన్ పరిధిలోని గణేష్ నగర్‌లో కొంతకాలంగా నెలకొన్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సమస్యకు పరిష్కారం లభించింది. డ్రైనేజీ





సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీ వాసులు తమ సమస్యను బీఆర్ఎస్ నాయకుడు గంథం నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు.కాలనీ వాసుల సమస్యను ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో, ఆయన ప్రత్యేక చొరవతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను అధికారులు పరిష్కరించారు. సమస్య పరిష్కారం కావడంతో కాలనీ వాసులు ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డికి, గంథం నాగేశ్వరరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సురం శంకర్, చాంద్ పాషా, శరత్, సంతోష్, అనంత్ తదితరులు పాల్గొన్నారు.

## చిలుకానగర్‌లో పలు గణేష్ మండపాలను సందర్శించిన ములకలపల్లి రాజేష్ ముదిరాజ్

చిలుకానగర్, సెప్టెంబర్ 20 ( మన మీ వార్త):



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ ఆదివారం డివిజన్ పరిధిలోని పలు గణేష్ మండపాలను సందర్శించారు.



ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని, మహా అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేష్ ముదిరాజ్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణ ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని, కులమతాలకు అతీతంగా భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. గణేష్ మండపాల వద్ద మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి ఎంతోమంది ఆకలి తీర్చడం ప్రశంసనీయమని పేర్కొన్నారు.మండపాల వద్ద భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన మాదిరిగానే రానున్న నిమజ్జన కార్యక్రమాన్ని కూడా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా నిర్వాహకులు, భక్తులు సహకరించాలని కోరారు. విఘ్నాలను తొలగించి ప్రజలకు అష్టైశ్వర్యాలు, పాడిపంటలు అందించే విఘ్నేశ్వరుడిని భక్తిశ్రద్ధలతో ఆరాధించాలని అన్నారు. గణపతి ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## శ్రీ లక్ష్మీ గణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాథుని దర్శించుకున్న ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్






రామంతపూర్, సెప్టెంబర్ 20 ( మన మీ వార్త):

రామంతపూర్‌లో శ్రీ లక్ష్మీ గణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ గణనాథుని మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ, గత 34 సంవత్సరాలుగా శ్రీ లక్ష్మీ గణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాథుని ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రామంతపూర్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచేలా, భక్తులను ఆకట్టుకునే విధంగా భారీ గణనాథుని ఏర్పాటు చేయడం సంతోషకరమని పేర్కొన్నారు.విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుని ఆశీస్సులు శ్రీ లక్ష్మీ గణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులతో పాటు భక్తులందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో అసోసియేషన్ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

## బీరప్పగడ్డ డివిజన్‌లో ఘనంగా నిర్వహించిన వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్న ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్)







**బీరప్పగడ్డ, సెప్టెంబర్ 20 ( మన మీ వార్త):**

వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) ఆదివారం బీరప్పగడ్డ డివిజన్‌లోని పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం పలు మండపాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శ్రీనగర్ కాలనీలోని రైజింగ్ యూత్ అసోసియేషన్, వరసిద్ధి వినాయక ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాలతో పాటు బ్యాంక్ కాలనీలోని దుర్గామాత ఆలయ కమిటీ, సౌత్ ప్రశాంత్ నగర్‌లోని రామ్ కా సేన యూత్, బీరప్పగడ్డలోని శివాజీ మహారాజ్ సేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు, యువత, మహిళలు, కాలనీ పెద్దలు, భక్తులతో ఆయన ఆత్మీయంగా మమేకమయ్యారు. వినాయక చవితి ఉత్సవాలు ప్రజల్లో ఐక్యత, సోదరభావం, భక్తి, సేవా స్ఫూర్తిని పెంపొందిస్తాయని ఇర్షాద్ ఖాన్ పేర్కొన్నారు. భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందిస్తూ, అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులతో బీరప్పగడ్డ డివిజన్ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమాల్లో స్థానిక యువత, మండపాల కమిటీ సభ్యులు, మహిళలు, కాలనీ పెద్దలు, భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రవీంద్ర నగర్ కాలనీలో అన్నదాన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న కంది శ్రవణ్ కుమార్ రెడ్డి





**హబ్సిగూడ, సెప్టెంబర్ 20 ( మన మీ వార్త):**

హబ్సిగూడ డివిజన్ రవీంద్ర నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కార్యక్రమానికి హాజరైన కంది శ్రవణ్ కుమార్ రెడ్డిని నిర్వాహకులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. తదుపరి భక్తులకు స్వయంగా అన్నదాన వితరణ చేశారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నిర్వాహకులను కంది శ్రవణ్ కుమార్ రెడ్డి అభినందించారు.

ఈ కార్యక్రమంలో సాయి బాబా టెంపుల్ సెక్రటరీ బి. సునిల్ కుమార్, డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాసు నాయక్, సుమన్ నాయక్, బాబు, మల్లేష్, స్వామి, రవి కుమార్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కొప్పులపల్లిలో వినాయక నవరాత్రులు మండపాలవద్ద నిత్య అన్నప్రసాదాలు



**సెప్టెంబర్ 20 మన మీ వార్త ప్రతినిధి వెల్దుర్తి**

వెల్దుర్తి మాసాయిపేట మండల కేంద్రాల్లో భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి.గ్రామాల్లో ఆలయాలు కుల యువజన సంఘాల్లో వినాయక ప్రతిష్టలు భక్తిశ్రద్ధలతో జరిపారు. నిత్యం ఏకదంతునికి పురోహితులచే ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. కొన్నిచోట్ల వినాయకులను స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేయగా మరికొన్నిచోట్ల నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండపాల వద్ద నిత్యా అన్నదాన కార్యక్రమాలు జరుగుతున్నాయి ఆదివారం కొప్పులపల్లి గ్రామంలో యువ నాయకుడు ముప్పిడి భగవాన్ రెడ్డి యాదవ రెడ్డి కర్ణాకర్ రెడ్డి బాచి చారి చంద్రం ఆంజనేయులు బిక్షపతి నరసింహులు సిద్ధి వినాయక నిమజ్జనం పూజా కార్యక్రమం ఊరేగింపులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిషియన్ గా గుర్తించండి

**మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 20, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-**

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో స్ట్రీట్ లైట్ వర్కర్స్ గా పని చేస్తున్న నాన్ పీహెచ్ వర్కర్లు తమను ఎలక్ట్రిషియన్లుగా గుర్తించాలని కోరుతున్నారు. తాము బల్దియాలో వీధి దీపాల వెలుగులు పంచడంలో స్తంబాలను ఎక్కి స్ట్రీట్ లైట్ల బిగింపుతో పాటు మరమ్మత్తులను చేయడం వీధి దీపాలను వెలిగించడం, ఆర్పడం వంటి పనులు చేస్తున్నామని ఎలక్ట్రిషియన్ గా గుర్తించాని డిమాండ్ తెరపైకి తెచ్చారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పడినప్పటి నుంచి నాన్ పీహెచ్ వర్కర్ గా విధుల్లో చేరినా ఇప్పటికి ఎలక్ట్రిషియన్ పనులు చేస్తున్నామని తమకు పనికి తగ్గ వేతనం రావడం లేదని, తాము చేస్తున్న పనికి గుర్తింపు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 18 నుంచి ఔట్ సోర్సింగ్ స్ట్రీట్ లైట్స్ ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎదుట ధర్నాచౌక్ లో నిరసనకు దిగారు.

జీవో 60, జీవో 63 ప్రకారం సీడీఎంఏ ఉత్తర్వులను అనుసరించి తమను నాన్ పీహెచ్ వర్కర్లుగా కాకుండా ఎలక్ట్రిషియన్ గా గుర్తించాలని డిమాండ్ చేస్తున్నారు. ఆర్మూర్ మున్సిపాలిటీలో పని చేస్తున్న స్ట్రీట్ లైట్ వర్కర్లకు ప్రతి నెల వేతనం రూ.19,500 చెల్లిస్తుంటే నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో రూ.16500 మాత్రమే చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు సర్వీసు కాలం దశాబ్ధం పై అనుభవం ఉన్నప్పటికీ వేతనాలు మాత్రం ఇప్పటికి పెరుగడం లేదని వాపోతున్నారు. ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా నియమితులమయ్యామని, స్కిల్స్ లేవని, అర్హత లేదని తెలుపడంతో కార్మిక శాఖ అధికారుల సూచనల మేరకు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మొదలుకుని డిప్యూటీ కమిషనర్, డిఈ వరకు అనుమతి తీసుకుని న్యాక్ లో శిక్షణ పూర్తి చేశామని తెలిపారు. తాము శిక్షణ పూర్తి చేసుకుని స్కిల్డ్ వర్కర్ గా సర్టిఫికెట్లను సమర్పించిన వేతనాలు మాత్రం పెరుగలేదని వాపోయారు. ఈ విషయంలో బల్దియా అధికారులకు విన్నవించినా









పట్టించుకోకపోవడంతోనే నిరసన చేస్తున్నట్లు తెలిపారు.

నిజామాబాద్ మున్సిపల్ కార్పరేషన్ లలో 60 డివిజన్ లలో దాదాపు 24 మంది సిబ్బంది స్ట్రీట్ లైట్ వర్క్ లో పని చేస్తున్నారు. ఏళ్ళ తరబడి అనుభవం పని చేసిన రికార్డులు ఉన్నా వేతనాలు లేవని పని భారం తగ్గడం లేదని బాధను వెల్లగక్కుతున్నారు. గతంలో అధికారులు ఇచ్చి,న హామీని అమలు చేయాలని, సీడీఎంఏ ఆదేశాలు అమలు చేయాలని కోరితే బల్దియా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. తాము నిరసన బాట పట్టడంతో బల్దియా అధికారులు బెదిరింపులకు దిగుతున్నారని వాపోయారు. తాము చేయాల్సిన స్ట్రీట్ లైట్ పేనులను ఇతర సిబ్బందోత పని చేయించడమే కాకుండా ఆందోళన విరమించుకపోతే విధుల నుంచి తొలగించి కొత్త వారిని నియమిస్తామని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 20 ఏళ్ళుగా పని చేస్తున్న వారు మొదలుకుని 15 ఏళ్ళు, 10 సంవత్సరాల సర్వీసు ఉన్న వారిని వేతనాలు పెంచాలని, ఎలక్ట్రిషియన్లుగా గుర్తించాలని, పని భారం తగ్గించాలని కోరుతుంటే ఉద్యోగ భద్రత లేదని, అర్హతల సాకు చూపి తొలగించే ప్రయత్నాలు చేస్తున్నారని, తమ న్యాయమైన డిమాండ్ల కోసం ఆందోళన కొనసాగిస్తామని తెలుపుతున్నారు. ఇప్పటికే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు చేస్తున్న ఆందోళనకు ప్రజాసంఘాలు, ప్రజలు, కార్మిక సంఘాలు మద్దతు తెలిపాయి.

# నాగమ్మ తాండ గొంతెండుతోంది!

నీళ్ల కోసం ఎన్నాళ్లు తిరగాలి?
- 20 రోజులు వచ్చాయి,మళ్లీ బంద్!
కలెక్టరేట్ గడప తొక్కినా, తీరని దాహం!
ప్రజావాణిలో వినతిపత్రం ఇచ్చినా,ఫలితం శూన్యం!
బోర్లు ఎండిపోయాయి,ట్యాంకులు ఖాళీ!
మిషన్ భగీరథ నీటి సరఫరా ఎక్కడ?
రైతుల బావులే దిక్కు... ట్రాక్టర్‌తో నీరు తెచ్చుకుంటున్న గ్రామం
ఇప్పుడే నీటి ఎద్దడి,వేసవిలో పరిస్థితి ఏంటి?
అధికారులారా...నాగమ్మ తాండ వైపు ఓసారి చూడండి!
నాగమ్మ తాండలో లో తీరని తాగునీటి కష్టం!
నాగమ్మ తాండ సర్పంచ్ మూడవత్ రాజి,గోపాల్.







**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 20 మీ వార్త**

వనపర్తి మండలం, నాగమ్మ తాండ న్యూస్ :నీళ్ల కోసం ఇంకెంత కాలం ఎదురుచూడాలి,నాగమ్మ తండా ప్రజల నుంచి వినిపిస్తున్న ప్రశ్న ఇది.



నెలల తరబడి కొనసాగుతున్న తాగునీటి సమస్యకు పరిష్కారం లభించకపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంట్లో కుళాయి తిప్పితే నీరు రావడం లేదు.. గ్రామంలోని బోర్లను ఆశ్రయిద్దామంటే అవి కూడా పనిచేయడం లేదు. మిషన్ భగీరథ ట్యాంకులకు నీరు చేరడం లేదు. దీంతో తాగునీటి కోసం ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు.

**కలెక్టరేట్ వరకు వెళ్లినా... శూన్యం...**

తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామ సర్పంచ్ మూడావత్ రాజి భర్త గోపాల్ ఆధ్వర్యంలో గ్రామస్థులు గతంలో కలెక్టరేట్‌ను ముట్టడించి ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. సమస్యను పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చిన అనంతరం కొద్దిరోజులు నీటి సరఫరాపై చర్యలు కనిపించాయని, ఆ తర్వాత పరిస్థితి మళ్లీ మొదటికొచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**ఆగస్టులో 20 రోజులు...ఆ తర్వాత మళ్లీ బంద్ నీరు...**

ఆగస్టు నెలలో సుమారు 20 రోజుల పాటు మిషన్ భగీరథ నీరు వచ్చిందని, ఆ తర్వాత మళ్లీ సరఫరా నిలిచిపోయిందని గ్రామస్థులు చెబుతున్నారు. ప్రస్తుతం ట్యాంకులకు సక్రమంగా నీరు రాకపోవడంతో గ్రామంలో తాగునీటి సమస్య తీవ్ర రూపం దాల్చిందని అంటున్నారు.నీరు వస్తుందన్న ఆశ.మళ్లీ సరఫరా ఆగిపోవడంతో నిరాశగా మారిందని ప్రజలు వాపోతున్నారు.

**బోర్లు ఉన్నాయి,నీరు లేదు...?**

గ్రామపంచాయతీ పరిధిలోని బోర్లు కూడా నీటిని అందించలేని పరిస్థితిలో ఉన్నాయని గ్రామస్థులు చెబుతున్నారు. భూగర్భజలాలు అందుబాటులో లేకపోవడంతో బోర్లు వేసినా ఫలితం ఉండడం లేదని సర్పంచ్ భర్త గోపాల్ పేర్కొన్నారు. తమ గ్రామంలో సుమారు 600 అడుగుల లోతు వరకు బోర్లు వేసినా నీటి లభ్యత లేకపోయిందని ఆయన తెలిపారు. దీనిపై సంబంధిత అధికారులు భూగర్భజల పరిస్థితిని పరిశీలించి, గ్రామానికి తాగునీటిని అందించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను తక్షణమే ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

**రైతుల బావుల నీటితో ప్రజల దాహం తీరుస్తున్న సర్పంచ్...**

ప్రభుత్వ నీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో గ్రామ ప్రజలను ఇబ్బందుల్లో వదిలేయకుండా సర్పంచ్ మూడావత్ రాజి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామంలోని కొందరు రైతులను కలిసి వారి బావుల నుంచి నీటిని తీసుకునేందుకు అనుమతి కోరుతున్నారు. వారి సహకారంతో గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా నీటిని తరలించి గ్రామస్థులకు అందిస్తున్నట్లు గోపాల్ తెలిపారు.ప్రభుత్వ పథకం ద్వారా రావాల్సిన నీటి కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితిలో . రైతుల బావుల నుంచి నీటిని తెచ్చి ప్రజల దాహం తీర్చాల్సి రావడం గ్రామంలో నెలకొన్న పరిస్థితికి అద్దం పడుతోంది.

**ఇప్పుడే ఇలా ఉంటే, వేసవిలో మా పరిస్థితి ఏంటి?**

ప్రస్తుతం నుంచే తాగునీటి కోసం ఇంత ఇబ్బంది పడుతుంటే రాబోయే వేసవిలో పరిస్థితి మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.బోర్లు పనిచేయడం లేదు.. ట్యాంకులకు నీరు రావడం లేదు. మిషన్ భగీరథ సరఫరా నిలిచిపోతోంది.ప్రత్యామ్నాయంగా రైతుల బావులపై ఆధారపడాల్సి వస్తోంది. ఈ పరిస్థితుల్లో వేసవిని ఎలా ఎదుర్కోవాలో అర్థం కావడం లేదని ప్రజలు వాపోతున్నారు.

**వాటర్‌మన్ సమాధానంతో మరింత ఆందోళన...**

నీటి సరఫరా ఎందుకు నిలిచిపోయిందని వాటర్‌మన్‌లను ప్రశ్నిస్తే తమకు తెలియదని సమాధానం ఇస్తున్నారని గ్రామస్థులు చెబుతున్నారు. అసలు నీరు ఎక్కడ ఆగుతోంది? ట్యాంకులకు ఎందుకు చేరడం లేదు? సరఫరా ఎప్పుడు పునరుద్ధరిస్తారు? అనే ప్రశ్నలకు స్పష్టమైన సమాధానం లేకపోవడంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది.

**ఎంపీడీవో స్పందన ఇదీ...**

నాగమ్మ తండా తాగునీటి సమస్యపై ఎంపీడీవోను వివరణ కోరగా, “ఈ సమస్య నా దృష్టికి నిన్ననే వచ్చింది. సంబంధిత అధికారులతో మాట్లాడి చర్చిస్తాను” అని తెలిపారు.మిషన్ భగీరథ ఏఈని వివరణ కోసం సంప్రదించేందుకు ప్రయత్నించగా ఆయన ఫోన్ కాల్‌కు స్పందించలేదు.

**ఇకనైనా తక్షణ చర్యలు తీసుకోవాలి!**

నాగమ్మ తండా ప్రజల సమస్యను అధికారులు మరో సాధారణ ఫిర్యాదుగా చూడకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. మిషన్ భగీరథ నీటి సరఫరా ఎందుకు నిలిచిపోయిందో గుర్తించి పునరుద్ధరించడంతో పాటు, గ్రామంలోని బోర్ల పరిస్థితిని పరిశీలించి సాధ్యమైన చోట మరమ్మతులు చేయాలి. భూగర్భజలాలు అందుబాటులో లేకపోతే ప్రత్యామ్నాయ తాగునీటి వనరును ఏర్పాటు చేసి ప్రజలకు నిరంతర నీటి సరఫరా అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.మా గ్రామానికి నీళ్లు ఇవ్వండి, వేసవి వచ్చే వరకు వేచి చూడొద్దు. అంటూ నాగమ్మ తండా ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు.

**నాగమ్మ తండా ఎదురుచూపు...అధికారుల చర్యల కోసం!**

ఒక వినతిపత్రం,ఒక హామీ,కొద్దిరోజుల నీరు,మళ్లీ అదే కష్టం. ఇలా కాకుండా ఈసారి శాశ్వత పరిష్కారం చూపాలని నాగమ్మ తండా ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో ప్రత్యేకంగా పర్యటించి, నీటి సరఫరా పరిస్థితిని పరిశీలించి, తక్షణ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తారా? అన్నది వేచి చూడాలి...

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS. published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512

# కేటీఆర్‌కు అడుగడుగునా జననీరాజనం,పెబ్బేరులో గులాబీ జోష్

- రైతుల సమస్యలే ప్రధాన ఎజెండా,పెబ్బేరులో కేటీఆర్ పర్యటన
- పెబ్బేరు ర్యాలీకి భారీ స్పందన,ఉత్సాహంలో బీఆర్ఎస్ శ్రేణులు
- కేటీఆర్ పర్యటన విజయవంతం,ధన్యవాదాలు తెలిపిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- రైతుల సమస్యలపై కేటీఆర్ ఆరా...విద్యుత్, సాగునీటి అంశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 20 మీ వార్త

పెబ్బేరు న్యూస్ : వనపర్తి జిల్లా పెబ్బేరులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనకు పార్టీ శ్రేణులు, రైతులు, ప్రజల నుంచి స్పందన లభించింది. రైతుల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు కేటీఆర్ గుమ్మడం సబ్‌స్టేషన్‌ను సందర్శించి విద్యుత్ సరఫరాకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. రైతులతో మాట్లాడి సాగు సమయంలో ఎదురవుతున్న విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రైతులు తరచూ విద్యుత్ కోతలు, లోఓల్టేజీ తదితర సమస్యలను కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లినట్లు వార్తా సంస్థలు పేర్కొన్నాయి. అనంతరం పెబ్బేరు పట్టణంలో జరిగిన కార్యక్రమంలో సాగునీరు, విద్యుత్ సరఫరా అంశాలపై కేటీఆర్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు.గ్రామాల నుంచి పెబ్బేరు వరకు సందడి,కేటీఆర్ పర్యటన నేపథ్యంలో మార్గమధ్యంలో పార్టీ శ్రేణులు, రైతులు, అభిమానులు స్వాగతం పలికారు. పెబ్బేరు పట్టణంలో నిర్వహించిన ర్యాలీ, సభ సందర్భంగా బీఆర్ఎస్ కార్యకర్తల్లో ఉత్సాహం కనిపించింది.



మహిళలు, యువత, రైతులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని పార్టీ వర్గాలు తెలిపాయి.పెబ్బేరు పట్టణంలో కేటీఆర్ ర్యాలీకి ప్రజలు స్పందించిన తీరును బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేకంగా ప్రస్తావించారు. కేటీఆర్ మాట్లాడిన సమయంలో ప్రభుత్వ విధానాలపై ఆయన చేసిన విమర్శలకు సభలో స్పందన కనిపించిందని పార్టీ నాయకులు పేర్కొన్నారు.రైతుల సమస్యలపై నేరుగా ఆరా,కేటీఆర్ పర్యటనలో ప్రధానంగా రైతుల విద్యుత్, సాగునీటి సమస్యలు చర్చకు వచ్చాయి. గుమ్మడం సబ్‌స్టేషన్‌లో లాగ్‌బుక్‌ను పరిశీలించి అధికారులు అందిస్తున్న విద్యుత్ సరఫరాపై వివరాలు అడిగి తెలుసుకున్నట్లు వార్తా కథనాలు వెల్లడించాయి. రైతులు తమకు నిరంతర విద్యుత్ అందడం లేదని ఫిర్యాదు చేసినట్లు కూడా నివేదికలు పేర్కొన్నాయి.ఈ నేపథ్యంలో పాలమూరు ప్రాంత రైతుల సాగునీరు, విద్యుత్ సమస్యలపై రాజకీయ చర్చ మరోసారి వేడెక్కింది.ప్రజల ఆక్రోశం స్పష్టమైంది. కేటీఆర్ పర్యటన విజయవంతం కావడం పట్ల మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు, పత్రికా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు...

## కేటీఆర్‌ది రాజకీయ రాద్ధాంతమే - వాస్తవాల ప్రస్తావనేది?

- పదేళ్ల పాలనలో పోతిరెడ్డిపాడు-- వెలిగొండపై ఏం చేశారు?
- ఇప్పుడు రైతుల నీటి హక్కులపై మాట్లాడటం విడ్డూరం: కాంగ్రెస్ నేతలు

ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 20 మీ వార్త :

వనపర్తి జిల్లా న్యూస్: పెబ్బేరులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ వర్గాలు ఘాటుగా కౌంటర్ ఇచ్చాయి. సాగునీరు, విద్యుత్, కృష్ణా జలాల అంశాలపై కేటీఆర్ చేసిన విమర్శలు వాస్తవాల కంటే రాజకీయ విమర్శలకే పరిమితమయ్యాయని పేర్కొన్నాయి. పదేళ్లపాటు అధికారంలో ఉన్న సమయంలో తెలంగాణ నీటి ప్రయోజనాల కోసం ఏం చేశారో ముందుగా ప్రజలకు వివరించాలని ప్రశ్నించాయి.పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యం పెంపు, వెలిగొండ ప్రాజెక్టు అంశాలను ప్రస్తావిస్తూ.. అప్పట్లో తెలంగాణ ప్రయోజనాల కోసం తీసుకున్న చర్యలను ప్రజల ముందుంచాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. వెలిగొండ ప్రాజెక్టుకు 2004లో పరిపాలనా అనుమతి, 2005లో పనులు ప్రారంభమైనట్లు సీఏజీ నివేదిక పేర్కొంటోందని తెలిపారు.

**ఏడు లక్షల ఎకరాలపై లెక్కలు చెప్పాలి...**

బీఆర్ఎస్ పాలనలో ఏడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించామని చెబుతున్న కేటీఆర్.. ఏ ప్రాజెక్టుల ద్వారా ఎంత నీరు అందించారు, కొత్తగా ఎన్ని ఎకరాలకు సాగునీరు వచ్చింది, ఏ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తయిందో ప్రాజెక్టుల వారీగా వివరించాలని కాంగ్రెస్ వర్గాలు కోరాయి. పాత ప్రాజెక్టుల ద్వారా వచ్చిన నీటిని తమ పాలనలో సాధించిన ఫలితంగా చెప్పడం, కొత్తగా ప్రాజెక్టులు నిర్మించి అదనపు ఆయకట్టుకు నీరందించడం ఒకటే కాదని వ్యాఖ్యానించాయి.

**ఎల్‌నినో, జూరాలపై వాస్తవాలు తెలుసుకోవాలి...**

ఎల్‌నినో సహజ వాతావరణ పరిణామమని, దాని ప్రభావంతో వర్షపాతం, ఉష్ణోగ్రతల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంటుందని కాంగ్రెస్ నేతలు తెలిపారు. అలాగే జూరాల ప్రాజెక్టు విషయంలో నీటి లభ్యత, నిల్వలు, ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో, ఆయకట్టు అవసరాలను పరిగణనలోకి తీసుకుని మాట్లాడాలని సూచించారు. రైతులకు సాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన బాధ్యతని, తెలంగాణకు రావాల్సిన కృష్ణా జలాల కోసం ప్రభుత్వం చర్యలు కొనసాగిస్తోందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నాయి. రాజకీయ విమర్శలకు బదులుగా ప్రాజెక్టుల వారీగా నీటి లెక్కలు, ఆయకట్టు వివరాలు ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశాయి...

## ఉప్పల్ డివిజన్‌లో పలు గణనాథులను దర్శించుకున్న రజిత పరమేశ్వర్ రెడ్డి





ఉప్పల్, సెప్టెంబర్ 20 ( మన మీ వార్త):

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉప్పల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి ఆదివారం డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించారు. మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు న్యూ భారత్ నగర్, శ్రీశ్రీనగర్ పార్క్, మల్లికార్జున నగర్, శేషసాయి నగర్, అమృత కాలనీ, రోడ్ నంబర్ 5, పద్మావతి కాలనీ, గణేష్ నగర్, కావేరి నగర్, కేకేఆర్ గార్డెన్, స్వరూప్ రెడ్డి నగర్ కాలనీలలోని గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ,



విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు.అనంతరం ఆయా వినాయక మండపాల నిర్వాహకులు రజిత పరమేశ్వర్ రెడ్డిని శాలువాలతో సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఈగ ఆంజనేయులు ముదిరాజ్, సల్ల ప్రభాకర్ రెడ్డి, జిత్తు, వంశీ గౌడ్, శివ, శశిరెడ్డి, బాబీతో పాటు ఆయా కాలనీల వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### బాబా పూర్ సర్పంచును పరామర్శించిన కూచాడి శ్రీహరిరావు



లక్ష్మణ్ చందా సెప్టెంబర్ 20 (మన మీ వార్త)

మండలంలోని బాబాపూర్ సర్పంచ్ పడిగెల లక్ష్మి అంజయ్య ఇటీవల కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో భార్యాభర్తలు బాధపడుతున్న విషయం తెలుసుకున్న నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కూచాడి శ్రీహరి రావు వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కొంద్ర నరేష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నారా గౌడ్, మాజీ సర్పంచులు తునికి నారాయణ, ప్రతాపరెడ్డి, గంగాధర్ గౌడ్,మాజీ ఎంపీటీసీ రాజేశ్వర్, పోన్కాల్ గంగారెడ్డి, బాబా పూర్ ఉపసర్పంచ్ సురేష్ రెడ్డి, వడ్యాల్ ఉప సర్పంచ్ రవీందర్ గ్రామస్తులు పాల్గొన్నారు



## అనిరుద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా శ్రీనివాస కళ్యాణం

పటాన్ చేరు సెప్టెంబర్ 20 మీ వార్త ప్రతినిధి :

- ముఖ్యఅతిథిగా మహిళా కమిషన్ సభ్యురాలు గోక శశికళ యాదవరెడ్డి..





అమీన్పూర్ డివిజన్ పరిధిలోని ఓడీఎఫ్ కాలనీలో శ్రీనివాస కల్యాణ మహోత్సవం కన్నుల పండుగగా, భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. అమీన్పూర్ మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ యువ నాయకుడు గోక అనిరుద్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.చందానగర్ వెంకటేశ్వర స్వామి దేవాలయ పురోహితులు ఆధ్వర్యంలో శ్రీనివాస స్వామివారి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనిరుద్‌రెడ్డి దంపతులు కల్యాణ వేడుకలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. వేద మంత్రోచ్చారణల నడుమ జరిగిన కల్యాణోత్సవంతో ఓడీఎఫ్ కాలనీ భక్తిభావంతో మార్మోగింది.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహిళా కమిషన్ సభ్యురాలు గోక శశికళ యాదవ్‌రెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు, కాలనీవాసులతో మమేకమై వారి స్థితిగతులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భక్తులతో కలిసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాలనీవాసులు, భక్తులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉప్పల్ భగాయత్‌లో అంగరంగ వైభవంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

గణనాథుని దర్శించుకున్న ప్రముఖులు -- భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీ

ఉప్పల్, సెప్టెంబర్ 20 ( మన మీ వార్త):

ఉప్పల్ భగాయత్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ కమ్యూనిటీ





హాల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గణనాథుని నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ భగాయత్ వాసులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అనంతరం పెద్ద సంఖ్యలో హాజరవుతున్న భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేస్తున్నారు. ఉత్సవాల సందర్భంగా పలువురు విశిష్ట అతిథులు గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొంటున్నారు.ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో హెచ్ఎండీఏ మాజీ కమిషనర్ చింజీవులు (ఐఏఎస్), మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, బీజేపీ నాయకులు జి. కృష్ణ, ఎం. లక్ష్మణ్, జి. దేవేంద్రరెడ్డి తదితరులు గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం వారు తీర్థప్రసాదాలు స్వీకరించారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో భక్తులతో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ఉత్సవాలు విజయవంతంగా కొనసాగేందుకు ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

## వెల్దుర్తిలో మహిళ మిస్సింగ్ కేసు నమోదు

సెప్టెంబర్ 20 మన మీ వార్త ప్రతినిధి వెల్దుర్తి



వెల్దుర్తి మండల కేంద్రానికి చెందిన ఓ మహిళ అదృష్టమైనట్లు వెల్దుర్తి ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు. గ్రామానికి చెందిన కాదరి మల్లేష్ భార్య సునీత 26 శనివారం ఉదయం ఇంట్లో చెప్పకుండా వెళ్లినట్లు ఆయన తెలిపారు. సాయంత్రం వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో భర్తతో పాటు కుటుంబీకులు సునీత ఆచూకీ కోసం బంధువులు గ్రామ పరిసర ప్రాంతాల్లో పెట్టినప్పటికీ ఆచూకీ దొరకలేదని ఎస్సై తెలిపారు. అదృశ్యమైన సునీత ఇంటి నుండి వెళ్లేటప్పుడు ఎరుపు రంగు చీర ధరించిందని చామన ఛాయా కలర్ ఉంటుందని ఆచూకీ తెలిసినవారు పోలీస్ స్టేషన్ నెంబర్ 8712657890 కి సమాచారం అందించాలని ఎస్ఐ తెలిపారు. భర్త ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ధర్మారంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా మహా అన్నదానం



లక్ష్మణ్ చందా సెప్టెంబర్ 20 (మన మీ వార్త)

మండలంలోని ధర్మారం గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో గణపతి మండపం వద్ద ఆదివారం రోజున ప్లాస్టిక్ ప్లేట్లను నిషేధించి,స్టీల్ ప్లేట్లలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, గణపతి ఉత్సవ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, యువతతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గణనాథుడిని దర్శించుకున్న అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని అందించారు. గ్రామంలో భక్తి, ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించేలా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉప్పల్ నియోజకవర్గంలో పలు గణనాథులను దర్శించుకున్న పరమేశ్వర్ రెడ్డి





ఉప్పల్, సెప్టెంబర్ 20 ( మన మీ వార్త):
గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదివారం రామంతాపూర్, బీరప్ప గడ్డ డివిజన్ల పరిధిలోని పలు వినాయక మండపాలను సందర్శించారు. రామంతాపూర్ ఇంద్రనగర్, ఇంద్రనగర్ సత్యనారాయణ స్వామి ఆలయం, శ్రీనివాసపురం, గోకులే నగర్, భరత్ నగర్, నెహ్రూ నగర్, ఉప్పల్ బీరప్ప గడ్డ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు ఆయా ప్రాంతాల్లో పర్యటించిన ఆయన గణనాథుడికి పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం వినాయక మండపాల నిర్వాహకులు పరమేశ్వర్ రెడ్డిని శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాఫిక్, వెంకటరెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షుడు నామ్ రాజీ రెడ్డి, హబ్సిగూడ డివిజన్ అధ్యక్షుడు కంది శ్రావణ్ రెడ్డి, బీరప్ప గడ్డ డివిజన్ అధ్యక్షుడు ఆకిటి ఆగం రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీకాంత్ యాదవ్, ఉపేందర్ రెడ్డి, భాస్కర్ గంగపుత్ర, సాగ శ్రీధర్, భాస్కర్, ముత్యాల జంగయ్య, జంగయ్య, అశోక్, సచిన్, నవీన్, సలీం, గౌతమ్, కిరణ్, రాజు, బెన్నీ, శోభ, శ్రీలత, తూర్పాటి జంగయ్య, జగదీష్ ముదిరాజ్, మధుసూదన్ రెడ్డి, గవ్వల సంతోష్, అనుపు చారి, వంశీ, అంజి తదితరులతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బొజ్జ గణపతి సన్నిధిలో ఘనంగా అన్నదాన కార్యక్రమం




కూకట్పల్లి సెప్టెంబర్ 20 మన మీ వార్త

కూకట్‌పల్లి భారతీయ జనతా పార్టీ కార్యాలయ ప్రాంగణంలో కూకట్‌పల్లి వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో కొలువుదీరిన బొజ్జ గణపతి స్వామివారి సన్నిధిలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు సౌజన్యంతో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం ప్రారంభానికి ముందు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్‌పల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ హనుమంతరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించి, సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా భక్తులకు అన్నప్రసాదం అందించడం ఆనందంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ నాయినేని సూర్యప్రకాష్ రావు, హర్షణపల్లి సూర్యారావు, చౌదరి నర్సింగరావు, నాయినేని పద్మారావు, చౌదరి సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం

(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 20, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

సీఎం రేవంత్ రెడ్డి (సీ సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం, సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకెళ్తోందని రూరల్ ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి అన్నారు. రూరల్ నియోజకవర్గ క్యాంప్? కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో 375 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఉత్తర్వు పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

**ప్రతి పేద కుటుంబానికి సొంతంగా ఇల్లు..**

ప్రతి పేద కుటుంబానికి సొంతంగా పక్కా ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మొత్తం రూ.18.75 కోట్ల విలువైన ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులకు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, గత పాలనలో పేదల అభివృద్ధిని విస్మరించారని ఎమ్మెల్యే విమర్శించారు. పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి గ్రామం, తండాలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇంటి నిర్మాణానికి లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మహిళా సంఘాల ద్వారా అవసరమైన రుణ సదుపాయం కల్పించే చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు.

**మహిళలకు ప్రభుత్వం తొలి ప్రాధాన్యత..**



మహిళలకు ప్రభుత్వం తొలి ప్రాధాన్యతనిస్తోందని, అనేక సంక్షేమ కార్యక్రమాలను మహిళల పేరుతో అమలు చేస్తున్నామని భూపతిరెడ్డి పేర్కొన్నారు. రూరల్ నియోజకవర్గానికి తొలి విడతలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని, ఇప్పటికే 80 శాతం ఇళ్ల నిర్మాణం సైతం పూర్తి చేసుకున్నారని.. మొదటి విడత కోటాలో మిగిలిన 375 మందికి పత్రాలు అందించినట్లు తెలిపారు. ఈ విడతలో అవకాశం దక్కని అర్హులైన వారికి రెండో విడతలో ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. రెండో విడతలో మరో 2 వేల ఇళ్లు నియోజకవర్గానికి రానున్నాయని పేర్కొన్నారు.

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా పక్కా ఇళ్లు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే భూపతి రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయరెడ్డి, బాలరాజు, భాస్కర్ రెడ్డి, పొలసాని శ్రీనివాస్, ఉమ్మాజి నరేష్, మండలాల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నాచారం హెచ్‌ఎంటీ నగర్‌లో వినాయక మండపాలను సందర్శించి అన్నప్రసాద వితరణలో పాల్గొన్న బీజేపీ నేత పోతగాని గోపాల్ గౌడ్

నాచారం, సెప్టెంబర్ 20 ( మన మీ వార్త ):

నాచారం డివిజన్ పరిధిలోని హెచ్‌ఎంటీ నగర్‌తో పాటు పలు బస్తీలలో గణేష్ ఉత్సవ కమిటీల ఆహ్వానం మేరకు బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ పలు వినాయక మండపాలను సందర్శించారు. ఈ సందర్భంగా నాచారం పెయింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. పూజా కార్యక్రమాల అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణలో గోపాల్ గౌడ్ స్వయంగా పాల్గొని భక్తులకు ప్రసాదాలను వడ్డించారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీల నిర్వాహకులను అభినందించారు. వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్మిక విభాగం సెల్ కన్వీనర్ కర్నాటి యోగేశ్వర్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు గందమల్ల గోపి, మంజులవాణి, పార్వతి, స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## జపాన్ కరాటే లో ప్రతిభ కనపరిచిన లక్ష్మణ్ చందా వాణి స్కూల్ విద్యార్థులు



లక్ష్మణ్ చందా సెప్టెంబర్ 20 (మన మీ వార్త)

నిర్మల్ లో నిర్వహించినటువంటి జపాన్ కరాటే అసోసియేషన్ వారు నిర్వహించిన బెల్ట్ ఎగ్జామ్ లో లక్ష్మణ్ చందా వాణి స్కూల్ విద్యార్థులు వారి యొక్క ప్రతిభ కనపరిచి రాజు, అబ్దుల్ రియాజ్, మోక్షిత, లోహిత, అభిజ్ఞ,రెడ్ బెల్టు మరియు శ్రీహన్ ఆరంజ్ బెల్ట్ సాధించడం జరిగింది. విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ యం.గంగాధర్,ఇన్చార్జి మౌనిక, కరాటే మాస్టర్ మనిషా, మరియు ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు విద్యార్థులను అభినందించడం జరిగింది.

## ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

- చెంగిచర్ల జై శ్రీ రామ్ నగర్ కాలనీ కమిటీ ఆధ్వర్యంలో
- 9 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని 10వ సంవత్సరం కూడా ఉత్సాహం తో గణపతిని ప్రతిష్ఠించారు

బోడుప్పల్ సర్కిల్ సెప్టెంబర్ 20(మన మీ వార్త)



మేడ్చల్ మల్కాజ్గిరి బోడుప్పల్ మునిసిపల్ కార్పొరేషన్ లో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు జరిగాయి చెంగిచర్ల జై శ్రీ రామ్ నగర్ కాలనీ కమిటీ ఆధ్వర్యంలో, గణపతి ని ప్రతిష్టించారూ 9సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని 10వ సంవత్సరం కూడా అదే ఉత్సాహం తో గణపతిని ప్రతిష్టించారు, గణపతి ని భక్తి శ్రద్ధలతో మరియు కుంకుమ పూజలు అలానే అన్నదాన కారిక్రమం నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

## అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జనం




ఉప్పల్, సెప్టెంబర్ 20 ( మన మీ వార్త):

ఉప్పల్ డివిజన్ సౌత్ స్వరూప్ నగర్ కాలనీలోని సంజన మాలతి కాంప్లెక్స్‌లో అపార్ట్‌మెంట్ వాసులు గణేష్ నిమజ్జన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. నిమజ్జన వేడుకల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటలో దుగ్యాల రజిని, వేణుగోపాల్ రావు రూ.1,55,001కు లడ్డూను దక్కించుకున్నారు. అనంతరం అపార్ట్‌మెంట్ వాసులు, ముఖ్యంగా మహిళలు, చిన్నారులు ఆటపాటలతో ఉత్సాహంగా పాల్గొని గణనాథునికి ఘనంగా వీడ్కోలు పలికారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ వేడుకలతో అపార్ట్‌మెంట్‌లో పండుగ వాతావరణం నెలకొంది. అపార్ట్‌మెంట్ అధ్యక్షుడు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు జలంధర్ రెడ్డి, కార్యదర్శి వెంకట్ రెడ్డి, కమిటీ సభ్యులు పురుషోత్తం రావు, కృష్ణతో పాటు పలువురు అపార్ట్‌మెంట్ వాసులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి.. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

మన మీ వార్త సెప్టెంబర్ 20 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ఉదయం 10 గంటల నుంచి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిలో జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజన్ స్థాయిలో రెవెన్యూ డివిజన్ అధికారులు, మండల స్థాయిలో మండల స్థాయి అధికారులు ప్రజావాణి కార్యక్రమన్ని నిర్వహిస్తారని పేర్కొన్నారు. ప్రజావాణిలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలు పై వినతులను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యల పరిష్కరించే దిశ గా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు రెవిన్యూ,మండల స్థాయిల లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# కేసీఆర్‌కు రెవెన్యూ నోటీసులు

**హైదరాబాద్ :** కేసీఆర్ ఫామ్‌హౌస్ కేంద్రంగా ఉన్న ఎర్రవల్లి భూముల వివాదంలో విచారణ ప్రారంభమయింది. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి విచారణకు ఆదేశించడంతో రెవెన్యూ యంత్రాంగం వేగంగా రంగంలోకి దిగింది. ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్ పరిసరాల్లో వివాదంలో ఉన్న సుమారు 385 ఎకరాల భూమిలో ప్రభుత్వ భూమి, అసైన్డ్ భూములు ఎంతమేర కలిసి ఉన్నాయో 30 రోజుల్లోగా తేల్చాలని అసెంబ్లీ వేదికగా సీఎం ఆదేశించిందున , గురువారం సిద్దిపేట జిల్లా మార్కూక్ తహశీల్దార్ కార్యాలయంలో అధికారులు ప్రత్యేకంగా సమావేశమై సంబంధిత రెవెన్యూ ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించారుఈ క్రమంలో గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ మార్కూక్ తహశీల్దార్ కార్యాలయంలో సర్వేయర్లు, రెవెన్యూ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్ పరిధిలోని సర్వే నంబర్లు, పాత పహాణీలు, భూముల రిజిస్ట్రేషన్ దస్తావేజులు, ప్రభుత్వ సీలింగ్ లేదా అసైన్డ్ భూముల రికార్డులను అధికారులు సమగ్రంగా బేరీజు వేశారు. వివాదాస్పద భూములపై క్షేత్రస్థాయిలో డిజిటల్ సర్వే చేపట్టేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను రెవెన్యూ బృందాలు యుద్ధప్రాతిపదికన సిద్ధం చేస్తున్నాయి.

## రాఘవేంద్ర నగర్ వినాయక మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



నాచారం, సెప్టెంబర్ 20 ( మన మీ వార్త):

హెచ్ఎంటీ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ రాఘవేంద్ర నగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మండపం వద్ద నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో పాటు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, మేడల మల్లికార్జున్ గౌడ్, మక్తాల శేఖర్, గౌడ్ సంఘం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆహ్వానించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలను చూసి ఎమ్మెల్యే నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## హనుమకొండనేడు (సోమవారం) ప్రజావాణి కార్యక్రమం

మన మీ వార్త సెప్టెంబర్ 20 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



జిల్లా కలెక్టరేట్, ఆర్డీవో, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజావాణి వినతుల స్వీకరణ
ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహిస్తున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.
హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో, హనుమకొండ, పరకాల ఆర్డీవో కార్యాలయాలు, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుండి అర్జీలను స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్, ఆర్డీవో, మండల కార్యాలయాల్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజలకు కలెక్టర్ ప్రకటనలో తెలియజేశారు.

## జనగామజిల్లాలో 17 నూతన మీ-సేవా కేంద్రాల ఏర్పాటుకు నియామక పరీక్ష ప్రశాంతంగా నిర్వహణ

మన మీ వార్త సెప్టెంబర్ 20 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



ఆదివారం, జిల్లాలో 17 నూతన మీ-సేవా కేంద్రాల ఏర్పాటు, నిర్వహణ కోసం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పర్యవేక్షణలో రాత పరీక్షను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించారు. ఈ నియామక ప్రక్రియకు మొత్తం (663) దరఖాస్తులు రాగా, పరిశీలన అనంతరం (638) మంది అభ్యర్థులు పరీక్షకు అర్హులుగా (జుశ్రీఅస్త్రఅఎశ్రీవ ఝుఅఇఅఝ్ఞవం) ఎంపికయ్యారు. పరీక్షకు అర్హత పొందిన (638) మందిలో (584) మంది అభ్యర్థులు పరీక్ష రాయగా, (54) మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డీ సెక్షన్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బీరప్పగడ్డలో గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, నేర్ధం భాస్కర్ గౌడ్

ఉప్పల్, సెప్టెంబర్ 20 ( మన మీ వార్త):



ఉప్పల్ నియోజకవర్గంలోని బీరప్పగడ్డ ప్రాంతంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన పలు గణేష్ మండపాలను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నేర్ధం భాస్కర్ గౌడ్, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండాల ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాల కోసం ప్రార్థించారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ సమితి నిర్వాహకులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, నేర్ధం భాస్కర్ గౌడ్, బండాల ప్రవీణ్ ముదిరాజ్లను ఘనంగా సత్కరించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వారు పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.
గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ సమితి నిర్వాహకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గణనాథుడికి ప్రత్యేక పూజలు

- లంబోదరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి: దూదిమెట్ల సోమేశ్ యాదవ్

మీ వార్త / కుత్బుల్లాపూర్ :







కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ డివిజన్‌లో వినాయక నవరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా శ్రీరామ్‌నగర్, పద్మానగర్ ఫేజ్--2 రోడ్ నంబర్ 24, రామకృష్ణనగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను బీఆర్ఎస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ.. వినాయక చవితి వేడుకలు ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి ఐక్యత, సామాజిక చైతన్యాన్ని పెంపొందిస్తున్నాయని అన్నారు. బాలగంగాధర్ తిలక్ ప్రారంభించిన సామూహిక వినాయక ఉత్సవాలు నేటికీ ప్రజల్లో సోదరభావాన్ని పెంపొందిస్తున్నాయని తెలిపారు. విఘ్నేశ్వరుడి కృపాకటాక్షాలతో ప్రతి కుటుంబం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.
ఈ కార్యక్రమాల్లో నాయకులు శౌరి రాజ్, దూదిమెట్ల కృష్ణ యాదవ్, కుమార్, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సతీష్ రెడ్డి, విజయ్, రమేష్, సత్యం, కేదార్నాథ్, బద్రీనాథ్, వెంకట్ సాయి, నగేష్, దశరథ్, ప్రసాద్, సతీష్‌తో పాటు కాలనీవాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామపాఠశాలల్లో పరిశుభ్రమైన వాతావరణం కల్పించడమే లక్ష్యం

మన మీ వార్త సెప్టెంబర్ 20 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

దేవరుప్పుల మండలంలోని అన్ని పాఠశాలల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం పూర్తి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దేవరుప్పుల మండల పాఠశాలలన్నీ పరిశుభ్రంమండలంలోని ప్రతి పాఠశాల ప్రాంగణంలో పరిశుభ్రతను నిరంతరం కొనసాగించాలి. విద్యార్థులకు ఆరోగ్యకరమైన, సురక్షితమైన విద్యా వాతావరణం కల్పించడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు దేవరుప్పుల మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. మండలంలోని ప్రతి పాఠశాల ప్రాంగణాన్ని పూర్తిగా శుభ్రపరిచి, పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించారు. ఈ నేపథ్యంలో ఆదివారం, దేవరుప్పుల మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల ఆవరణల్లో ఉన్న చెత్తాచెదారం, కలుపు మొక్కలు, పొదలను తొలగించి ప్రాంగణాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మేనక మాట్లాడుతూ.. పాఠశాలలు విద్యార్థులకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించే కేంద్రాలుగా ఉండాలనే ఉద్దేశ్యంతో మండలంలోని ప్రతి పాఠశాలలో ప్రత్యేక



పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టామన్నారు. పాఠశాల ప్రాంగణాలు, తరగతి గదుల పరిసరాలు, ఆట స్థలాలు, నీటి వనరుల వద్ద పరిశుభ్రత చర్యలు చేపట్టి, పూర్తిస్థాయిలో శుభ్రం చేయడం జరిగిందన్నారు. ఇదే విధంగా పాఠశాలల్లో పరిశుభ్రతను నిరంతరం కొనసాగిస్తూ, పాఠశాల ప్రాంగణాల్లో ఎప్పటికప్పుడు శుభ్రత పాటిస్తూ, ఆరోగ్యకరమైన విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు అధికారులు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్ సూచించడం జరిగింది. పాఠశాలల పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్యం, భద్రతతో పాటు మెరుగైన విద్యా వాతావరణానికి పునాదిగా నిలుస్తుంది.

# డిజెఎఫ్ మహాసభలకు మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణకు ఆహ్వానం

- 7న సంగారెడ్డిలో 11వ రాష్ట్ర మహాసభలు
- డిజెఎఫ్ కృషిని అభినందించిన మాజీ ఎమ్మెల్యే

పటాన్ చేరు సెప్టెంబర్ 20 మీ వార్త ప్రతినిధి :

అక్టోబర్ 7న సంగారెడ్డిలో నిర్వహించనున్న దళిత జర్నలిస్టుల ఫోరం (డిజెఎఫ్) 11వ రాష్ట్ర మహాసభలకు హాజరు కావాలని మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణను డిజెఎఫ్ నాయకులు ఆదివారం ఆహ్వానించారు. పటాన్‌చెరులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మహాసభల కరపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణ మాట్లాడుతూ.. దళిత జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం డిజెఎఫ్ నాయకులు చేస్తున్న కృషిని అభినందించారు. అక్టోబర్ 7న సంగారెడ్డిలో నిర్వహించనున్న డిజెఎఫ్ రాష్ట్ర మహాసభలకు హాజరవుతానని తెలిపారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న దళిత జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయడం అభినందనీయమన్నారు. దళితుల జీవితాల్లో విద్య కీలకమైన మార్పును తీసుకువస్తుందని పేర్కొన్న ఆయన, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా కృషి చేయాలని డిజెఎఫ్ నాయకులకు సూచించారు. విద్య ద్వారా సామాజిక, ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు తలారి



యాదగిరి, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు రాపాక విజయ్ రాజు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రామని అశోక్, జిల్లా కార్యదర్శి ముక్కగల్ల యాదన్న తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు ఉన్నాయా.అర్హతలు ఏమిటి



మీ వార్త సెప్టెంబర్ 20 ......

భూదాన్ పోచంపల్లి గౌస్ కొండ గ్రామ సమీపంలోని ఆకాశ్ మెడికల్ ఉ జనరల్ స్టోర్స్ వద్ద క్లినిక్ నిర్వహిస్తూ చిన్నారులతో సహా రోగులకు వైద్యం అందిస్తున్న వ్యక్తి అర్హతలు, క్లినిక్‌కు ఉన్న అనుమతులపై స్థానికులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ఆర్.ఎం.పి పేరుతో వైద్యం చేస్తున్న వ్యక్తికి చెల్లుబాటు అయ్యే విద్యార్హతలు, రిజిస్ట్రేషన్ ఉన్నాయా అనే అంశంపై అధికారులు విచారణ చేపట్టాలని వారు కోరుతున్నారు.
క్లినిక్ నిర్వహణకు సంబంధించిన అనుమతులు, వైద్య అర్హతలు, మందుల వినియోగం, రోగుల రికార్డులు, చిన్నారులకు అందిస్తున్న వైద్య సేవలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి వాస్తవాలను వెల్లడించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆరోపణలు నిజమైతే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ



శివ్వంపేట మండలం ఎదుల్లాపూర్ గ్రామంలో వినాయకుని విగ్రహం వద్ద ఆదివారం మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు.వినాయక మండపం వద్దకు చేరుకున్న కల్లూరి హరికృష్ణకు విగ్రహ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కులాలు మతాలకు అతీతంగా సోదర భావంతో వినాయక ఉత్సవాలు నిర్వహించుకోవడం భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాదిరెడ్డి ,దంత వైద్యులు సంతోష్,నాయకులు కల్లూరి రాములు,వెంకటేష్ పద్మయ్య ,వెంకట్రెడ్డి,శంకర్, స్వామి,రామచందర్ లు ఉన్నారు.

# రైతు బజార్ లో పారిశుద్ధ్య లోపాలు పాడైన కూరగాయల పై కాలు పెట్టి జారిపడి మహిళ కు గాయాలు

**కూకట్పల్లి సెప్టెంబర్ 20 మన మీ వార్త**

అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్ కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ జేఎన్‌టీయూ సమీపంలోని రైతు బజార్‌లో పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేకపోవడంతో ప్రమాదం చోటుచేసుకుంది రైతు బజార్‌కు కూరగాయలు కొనుగోలు చేసేందుకు వచ్చిన ఓ మహిళ అక్కడ నేలపై పేరుకుపోయిన పాడైన కూరగాయలపై కాలు పెట్టడంతో అదుపుతప్పి జారిపడి కిందపడిపోయినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో మహిళ వెన్నుపూసకు బలమైన గాయం అయినట్లు సమాచారం ప్రమాదాన్ని గమనించిన అక్కడి వ్యాపారులు, ప్రజలు వెంటనే ఆమెను సమీపంలోని రాందేవ్ హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందించేలా చర్యలు తీసుకున్నారు. రైతు బజార్‌లో పాడైపోయిన కూరగాయలు వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ వాటిని సకాలంలో తొలగించకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు కూరగాయల కోసం రైతు బజార్‌కు వస్తుంటారని, ఇలాంటి ప్రదేశాల్లో పారిశుద్ధ్య నిర్వహణ నేల శుభ్రత వ్యర్థాల తొలగింపు విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన



అవసరం ఉందని వారు కోరుతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సిఎంసీ అధికారులు వెంటనే రైతు బజార్‌ను పరిశీలించి పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపరచాలని, పాడైన కూరగాయలు మరియు వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు

అదేవిధంగా రైతు బజార్ లోని నేలపై జారే పదార్థాలు పేరుకు పోకుండా క్రమం తప్పకుండా శుభ్ర పరిచేలా సిబ్బందిని ఏర్పాటు చేయడంతో పాటు ప్రజల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు

# పోతిరెడ్డిపేటలోగణనాథులను దర్శించిన బీసీ జేఏసీ నాయకులు.

**- పోతిరెడ్డి పేటగ్రామ పౌరుడు బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ ఆధ్వర్యంలో.**

**మన మీ వార్త హుజురాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 20..**

హుజురాబాద్ మండలం లోని పోతిరెడ్డిపేట గ్రామంలో గల గణనాథులను పోతిరెడ్డి పేటగ్రామ పౌరుడు బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ ఆధ్వర్యంలో బీసీ జేఏసీ నాయకులు ఆదివారం రోజు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షులు సందేల వెంకన్న మాట్లాడుతూ, పోతిరెడ్డిపేట గ్రామంలోని గణనాథులను దర్శించు కోవడం పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, గ్రామ ప్రజల యొక్క భక్తి భావాన్ని అభినందించినారు. వినాయకుని ఆశీస్సులతో పోతిరెడ్డి పేట గ్రామ ప్రజలు ఎలాంటి విఘ్నాలు లేకుండా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యములతో సుభిక్షంగా జీవించాలని ఆ గణనాధుని మనసారా కోరుకుంటున్నట్లు



తెలియ జేసినారు. గ్రామ ప్రజలందరూ భక్తి భావంతో అందరి కొరకు మనం మన కొరకు అందరూ అనేవిధంగా మెదిలి ఆ వినాయకుని కృపాకటాక్షముతో ఒకరికి ఒకరు తోడు నీడగా ఉంటూ ఆదర్శవంతమైన పౌరులుగా పోతిరెడ్డి పేట గ్రామానికి గొప్పకీర్తి ప్రతిష్టలను తీసు కొని రావాలని కోరినారు. ఇదేవిధంగా పోతిరెడ్డి పేట గ్రామ ప్రజలలోభక్తి భావంతో కూడిన స్ఫూర్తి భవిష్యత్తులో కూడా వెలుగొందాలని మన



స్ఫూర్తిగా ఆకాంక్షించినారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ ప్రధాన కార్యదర్శి ఇప్ప కాయల సాగర్, హుజురాబాద్ మండలం బిఆర్ఎస్ ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు వన్నాల శివాజీ, బీసీ జేఏసీ ఉపాధ్యక్షులు నాయకులు మామునూరు ప్రవీణ్ కుమార్, కొలిపాక క్రాంతి కుమార్, పోగు సమ్మయ్య, తదితరులు పాల్గొని గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు అందజేసినారు.

# రివర్స్‌లో వచ్చిన లారీ ఢీ.. వాకింగ్‌కు వెళ్లిన వ్యక్తి మృతి!

**అశోక్‌నగర్‌లో తెల్లవారుజామున ఘోర ప్రమాదం**

**తలకు తీవ్ర గాయాలు.. అక్కడికక్కడే మృత్యువాత**

**పటాన్ చేరు సెప్టెంబర్ 20 మీ వార్త ప్రతినిధి :**

తెల్లవారుజామున వాకింగ్‌కు వెళ్లిన ఓ వ్యక్తిని వెనుకకు వస్తున్న లారీ ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలై మృతి చెందిన విషాద ఘటన అశోక్‌నగర్‌లో చోటుచేసుకుంది. రామచంద్రాపురం పోలీసుల వివరాల ప్రకారం.. మయూరినగర్‌కు చెందిన బిక్కుమల్లా సత్యనారాయణ (61) ప్రతిరోజూ మాదిరిగానే ఆదివారం తెల్లవారుజామున సుమారు 5.50 గంటలకు వాకింగ్‌కు ఇంటి నుంచి బయలుదేరారు.ఉదయం 9 గంటల వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆయన ఆచూకీ కోసం గాలించారు. ఈ క్రమంలో అశోక్‌నగర్‌లోని డీఎస్ గ్రాండ్ హోటల్ సమీపంలో రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడని, మృతదేహాన్ని పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం అందింది.వెంటనే ఆసుపత్రికి చేరుకున్న సత్యనారాయణ కుమారుడు బిక్కుమల్లా రాకేష్ (27) మృతదేహాన్ని పరిశీలించగా.. అది తన తండ్రిదేనని గుర్తించారు. అనంతరం ప్రమాద స్థలానికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు.ఎన్‌హెచ్65 సేవా రహదారిపై డీఎస్ గ్రాండ్ హోటల్ ఎదుట ఓ లారీ డ్రైవర్ లారీని వెనుకకు తీసుకెళ్తున్న సమయంలో..వెనుక వైపు నడుచుకుంటూ వెళ్తున్న సత్యనారాయణను ఢీకొట్టినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ఈ ప్రమాదంలో ఆయన తలకు తీవ్ర గాయమై, అధిక రక్తస్రావంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నారు.

ప్రమాదానికి కారణమైన లారీ టీఎస్--07 యూ--ఎం--5657గా, దాని డ్రైవర్ భీమనాయుడు, తండ్రి పేరు చెన్నయ్యగా పోలీసులు గుర్తించారు. తన తండ్రి మృతికి కారణమైన లారీ డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ రాకేష్ రామచంద్రాపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు రామచంద్రాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# వినాయక నవరాత్రుల సందర్భంగా గాంధీనగర్ కాలనీలో ఘనంగా అన్నప్రసాద వితరణ...

**- ముఖ్య అతిథిగా హాజరైన జవహర్ నగర్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ , కోటేష్ గౌడ్...**

**జవహర్ నగర్ సెప్టెంబర్ 20: (వార్త ప్రతినిధి)**

వినాయక చవితి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా జవహర్‌నగర్ లోని గాంధీనగర్ కాలనీ గల్లి క దోస్తాన్ ఆధ్వర్యంలో మధు గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, ప్రసాద్ కుమార్ అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ డివిజన్ ల అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, కోటేష్ గౌడ్ అన్నప్రసాదాన్ని ప్రారంభించి, స్వయంగా భక్తులకు వడ్డించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ.. గణనాథుడి దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జవహర్‌నగర్ మాజీ కార్పొరేటర్లు, బల్లి శ్రీనివాస్, ప్రేమల శ్రీనివాస్, మనోధర్ రెడ్డి, నాయకులు వీర్ల బుజ్జి, నాయక్ భాస్కర్, మాట్ల వినయ్, తదితరులు పాల్గొన్నారు. కాలనీ వాసులు, భక్తులు విశేష సంఖ్యలో హాజరై ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం



కలగకుండా నిర్వాహకులు కాలనీ కమిటీ సభ్యులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఉత్సాహభరితమైన ఆధ్యాత్మిక వాతావరణంలో ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.

## 108 రకాల స్వీట్లు, 108 ప్రసాదాలతో గణనాథుడికి ఘన నైవేద్యం

**మంచిర్యాల,** మంచిర్యాల పట్టణంలోని జన్మభూమి నగర్ సృష్టి ఎంక్లేవ్ అపార్ట్‌మెం ట్‌లో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వివిధ రకాల ముగ్గులతో ఆలయ ప్రాంగణాన్ని అందంగా అలంకరించారు. అనంతరం 108 రకాల స్వీట్లు, 108 రకాల ప్రసాదాలతో స్వామివారికి నైవేద్యాలు సమర్పించి అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా అపార్ట్‌మెంట్ కాలనీవాసులు భక్తిశ్రద్ధల తో గణనాథుడిని పూజించి, ప్రత్యేక నైవేద్యాలను సమర్పించారు. కార్యక్రమంలో పేరం రాజయ్య--జోత్స్న దంపతులు, న్యాయవాది అలేఖ్య నటేశ్వర్, ఎథిక్ అకాడమీ యాజమాన్యం, పల్లవి మోడల్ స్కూల్ యాజమాన్యం, శ్రీనివాస్, సత్యనారాయణరెడ్డి, సతీష్‌రావు, చౌదరి, రాజగోపాల్‌తో పాటు మహిళలు, చిన్నారులు, కాలనీవా సులు తదితరులు పాల్గొన్నారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సామూహికంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను కాలనీవాసులు అభినందించారు

## ములుగు జిల్లా.ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

**- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.**

**- జిల్లా కలెక్టరేట్, ఆర్డీవో, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం.**

**మన మీ వార్త సెప్టెంబర్ 20 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**




ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ములుగు జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు ములుగు ఆర్డీవో కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా పరిధిలో జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ డివిజన్ పరిధిలో రెవెన్యూ డివిజన్ అధికారులు, మండల స్థాయిలో మండల స్థాయి అధికారులు ప్రజావాణి నిర్వహించాలని ఈ ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

## అటవి పందులు, కోతుల బెడదతో పంట నష్టం

**శివ్వంపేట మీ వార్త ప్రతినిధి సెప్టెంబర్ (20):**

సెప్టెంబరు మండల పరిధిలోని ఎదుల్లాపూర్ గ్రామంలో అటవి పందులు,కోతుల బెడదతో వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లిందని రైతు వెంకట్‌రెడ్డి ఆదివారం ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన రైతు వెంకట్ రెడ్డి కి చెందిన సుమారు ఎకరం వరి పంట పొట్ట దశలో ఉండగా అటవి పందులు,కోతులు దాడి చేసి పూర్తిగా ధ్వంసం చేశాయని తెలిపారు. ఒకవైపు వర్షాభావ పరిస్థితులతో ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, మరోవైపు అడవి పందులు, కోతుల బెడదతో పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటను కాపాడుకోలేకపోతున్నామని రైతు వాపోయారు.పంట చేతికొచ్చే సమయంలో జంతువులు ధ్వంసం చేయడంతో తీవ్రంగా నష్టపోతున్నామని తెలిపారు.అధికారులు స్పందించి అడవి పందులు, కోతుల బెడదను అరికట్టి, పంట నష్టపోయిన రైతులకు ఆదుకోవాలని రైతు కోరారు.

## వినాయక నవరాత్రుల సందర్భంగా మోహనరావు కాలనీలో ఘనంగా అన్నప్రసాద వితరణ...

**- ముఖ్య అతిథిగా హాజరైన మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ చామకూర మహేందర్ రెడ్డి...**



**జవహర్‌నగర్ సెప్టెంబర్ 20: (వార్త ప్రతినిధి)**

వినాయక చవితి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా జవహర్‌నగర్‌లోని మోహనరావు కాలనీ కమిటీ హాలు వద్ద బత్తిని అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. మోహనరావు కాలనీ కమిటీ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ చామకూర మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అన్నప్రసాదాన్ని ప్రారంభించి, స్వయంగా భక్తులకు వడ్డించారు. ఈ సందర్భంగా చామకూర మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గణనాథుడి దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.


ఈ కార్యక్రమంలో జవహర్‌నగర్ తొలి మేయర్ మేకల కావ్య, బీఆర్ఎస్ జవహర్‌నగర్ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, నాయకులు బండకింది ప్రసాద్, మునగాల సతీష్, పల్లెపు రవి, శోభారెడ్డి, తాండ్ర జలంధర్, బండి నవీన్, జిట్టా శ్రీవాణి, బోయినపల్లి నరసింహ, పూజారి రాజు తదితరులు పాల్గొన్నారు. కాలనీ వాసులు, భక్తులు విశేష సంఖ్యలో హాజరై ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు కాలనీ కమిటీ సభ్యులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఉత్సాహభరితమైన ఆధ్యాత్మిక వాతావరణంలో ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.

## యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ సంస్థ సమన్వయ సమావేశం

**- మానవ హక్కుల ఉల్లంఘన, ప్రజా సమస్యలపై పోరాడుతాం**

**- యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ సంస్థ డైరెక్టర్, ఫౌండర్ డి కమలాకర్**

**బోడుప్పల్ సర్కిల్ సెప్టెంబర్ 20(మన మీ వార్త)**



మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ డైరెక్టర్ అండ్ ఫౌండర్ బి కమలాకర్ ఆధ్వర్యంలో, యూనివర్సల్ హ్యూమన్ రైట్స్, అండ్ లీగల్ అవేర్నెస్ అసోసియేషన్ సభ్యుల సమన్వయ సమావేశం జరిగింది. యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ నేషనల్ చైర్మన్ గా ప్రముఖ సినీ నటుడు సుమన్ తల్వార్ వ్యవహరిస్తున్న, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ నేషనల్ ప్రెసిడెంట్ రమేష్, నేషనల్ డైరెక్టర్ అడప ప్రవళిక, తెలంగాణ మహిళా సెక్రెటరీ మేరాజ్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, మానవ హక్కుల ఉల్లంఘనలపై యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ సంస్థ పోరాడుతుందని, నేటి సమాజాన్ని పీడిస్తున్న అనేక సంఘటనలను సభ్యులకు వివరిస్తూ, మనకు నిత్యం జరిగే సమస్యలపై ఎలా పోరాడాలి? తప్పు చేసిన వారిని ఎలా ప్రశ్నించాలి అని అనేక విషయాలను కమిటీ సభ్యులకు క్షుణ్ణంగా వివరించారు. అన్యాయాన్ని ఎదిరిస్తూ, సామాన్య ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తులు యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ లో సభ్యులుగా చేరవచ్చని, సమ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావడమే తమ లక్ష్యమని డైరెక్టర్, ఫౌండర్ కమలాకర్ తెలిపారు. కుల మతాలకు తావు లేకుండా, పార్టీలకతీతంగా ప్రజా సమస్యలపై మానవ హక్కుల ఉల్లంఘన పై యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ సంస్థ పనిచేస్తుందని, అదేవిధంగా సామాన్య ప్రజలకు చట్టాల పైన, లీగల్ వ్యవహారాల పైన అవగాహన కల్పిస్తున్నామని ఆయన అన్నారు. అనంతరం సభ్యులందరినీ ఘనంగా సన్మానించి సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తేజస్‌లో ప్రయాణించిన భారత్, జపాన్ ఎయిర్‌ఫోర్స్ చీఫ్‌లు

భారత్– జపాన్ ద్వైపాక్షిక వాయుసేన సంయుక్త విన్యాసాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. 'వీర్ గార్డియన్–2026'లో భాగంగా జోధ్‌పుర్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ నుంచి ఈ సంయుక్త విన్యాసాలు నిర్వహించారు. ఈ క్రమంలో భారత్‌కు చెందిన తేలికపాటి యుద్ధవిమానం తేజస్‌లో జపాన్ ఎయిర్ సెల్ఫ్ డిఫెన్స్ ఫోర్స్ అధిపతి జనరల్ టకెహిరో మొరిటా, భారత వైమానిక దళం చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ కలిసి ప్రయాణించారు. ఈ ప్రయాణం అనంతరం భారత్, జపాన్‌ల వైమానిక దళ చీఫ్‌లు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఇరు దేశాల మధ్య సంబంధాలను ప్రస్తావించారు. కాగా, ఈ విన్యాసాల్లో ఐఏఎఫ్ తరఫున స్వదేశీ తేలికపాటి యుద్ధ విమానం తేజస్, సుకోయ్–30ఎంకేఐ, రఫేల్ వంటి అత్యాధునిక యుద్ధ విమానాలు పాల్గొనగా, జేఏఎస్‌డీఎఫ్ నుంచి ఎఫ్–2ఏ ఫైటర్ జెట్ పాల్గొంది.



### భారత్– జపాన్ రక్షణ సంబంధాలను ఐఏఎఫ్ చీఫ్ హర్షం

తొలిసారిగా జపాన్ యుద్ధ విమానాలు భారత గడ్డపై నుంచి కార్యకలాపాలు సాగించడంపై భారత వైమానిక దళం చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. భారత్–జపాన్ మధ్య రక్షణ సహకారంలో ఇదొక ప్రధాన మైలురాయి అని అభిప్రాయపడ్డారు. అలాగే ఇండో–పసిఫిక్‌లో భారత్, జపాన్‌ల మధ్య పెరుగుతున్న వ్యూహాత్మక సమన్వయాన్ని నొక్కి చెప్పారు. ఇరు దేశాల వైమానిక దళాల మధ్య బలపడుతున్న సంబంధాలను వర్ణించడానికి అమర్ ప్రీత్ సింగ్ ఒక ప్రాచీన సంస్కృత పదబంధాన్ని ఉటంకించారు. "'అపత్సు మిత్రం' అంటే ఆపదలో ఆదుకునే స్నేహితుడు అని ఒక సంస్కృత నానుడి ఉంది. భారత వైమానిక దళం, జపాన్ ఎయిర్‌ఫోర్స్ మధ్య ఉన్న సంబంధంలో ప్రతిబింబించే స్ఫూర్తి కూడా సరిగ్గా అదేనని నేను భావిస్తున్నాను. ఇది పరస్పర గౌరవం, వృత్తి పరమైన విశ్వాసం, శాంతి, స్థిరత్వం పట్ల ఉమ్మడి నిబద్ధతపై నిర్మించిన భాగస్వామ్యం. జపాన్ యుద్ధ విమానాలు తొలిసారిగా భారత గడ్డపై నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తున్నందున ఈ విన్యాసాలు ఒక గొప్ప మైలురాయిగా నిలుస్తాయి. భారత్, జపాన్‌లు స్వేచ్ఛాయుత, బహిరంగ, నియమ ఆధారిత ఇండో–పసిఫిక్ అనే దార్శనికతను పంచుకుంటున్నాయి. ఇరు దేశాల వాయుసేనల మధ్య బలమైన సహకారం ఆయా దేశాల ఉమ్మడి లక్ష్యానికి దోహదపడుతుంది. ఈ విన్యాసాలు ఇరు దేశ వైమానిక దళాల మధ్య ఉన్న అత్యంత ఉన్నత స్థాయి నమ్మకాన్ని, విశ్వాసాన్ని ప్రతిబింబిస్తాయి. భారత్, జపాన్‌లు కలిసి విన్యాసాలు చేసినప్పుడు ఒకరి నుంచి ఒకరు నేర్చుకుంటాం. కలిసి విమానాలు నడుపుతాం, కలిసి శిక్షణ పొందుతాం. కాబట్టి ఇరుపక్షాలు బలపడతాయి. సంయుక్త విన్యాసాలు ఇరుపక్షాలకు ఒకరి కార్యకలాపాల నుంచి ఒకరు నేర్చుకోవడానికి, వారి సామర్థ్యాలను మెరుగుపరుచుకోవడానికి ఒక అవకాశాన్ని అందిస్తాయి. "

### 'తేజస్‌లో ప్రయాణాన్ని ఆయన ఆస్వాదించారని అనుకుంటున్నాను'

జపాన్ ఎయిర్ సెల్ఫ్ డిఫెన్స్ ఫోర్స్ అధిపతి జనరల్ టకెహిరో మొరిటా ఈ రోజు (ఆదివారం) తేజస్‌లో ప్రయాణించారని భారత వైమానిక దళం చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ తెలిపారు. ఆయన ఈ విమానయానాన్ని ఆస్వాదించారని తాను ఆశిస్తున్నానని చెప్పారు. అయితే, భారత రక్షణ విమానయాన రంగం పరిశోధన, అభివృద్ధి, ఉత్పత్తిలో వేగంగా అభివృద్ధి చెందుతోందని అభిప్రాయపడ్డారు. పెద్ద సంఖ్యలో తేజస్ విమానాలకు ఆర్డర్లు ఇచ్చినప్పటికీ, ప్రపంచ సరఫరా గొలుసు సమస్యల కారణంగా కొన్ని డెలివరీలు ప్రభావితమయ్యాయని పేర్కొన్నారు. అధునాతన మధ్య తరహా యుద్ధ విమానమైన తేజస్ ఎంకే–2 అభివృద్ధి భారతదేశ రక్షణ విమానయాన పరిశ్రమ అభివృద్ధిని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్తుందన్నారు.

### మేక్ ఇన్ ఇండియాకు చిహ్నంగా తేజస్ : జపాన్ వైమానిక దళ చీఫ్

మరోవైపు, భారతీయ యుద్ధ విమానాన్ని నడిపే అవకాశం లభించినందుకు జపాన్ ఎయిర్ సెల్ఫ్–డిఫెన్స్ ఫోర్స్ చీఫ్ జనరల్ టకేహిరో మొరిటా సంతోషం వ్యక్తం చేశారు. అలాగే, ఈ అనుభవం భారత్–జపాన్ మధ్య పెరుగుతున్న రక్షణ భాగస్వామ్యంలో ఒక కీలకమైన అంశమని పేర్కొన్నారు. తేజస్ యుద్ధ విమానాన్ని దేశ సాంకేతిక ఆవిష్కరణకు, మేక్ ఇన్ ఇండియా కార్యక్రమానికి చిహ్నంగా అభివర్ణించారు. విమానాన్ని నడుపుతున్నప్పుడు, దీని అభివృద్ధికి దోహదపడిన సైనిక, పారిశ్రామిక రంగాల్లోని ఎందరో వ్యక్తుల కృషిని తాను స్మరించుకున్నానని చెప్పారు. తేజస్‌లో ప్రయాణాన్ని తాను ఒక అమూల్యమైన అనుభవంగానే కాకుండా, ఎన్నో ఏళ్లుగా మన రెండు దేశాల వైమానిక దళాల మధ్య ఏర్పడిన నమ్మకం, విశ్వాసం, భాగస్వామ్యానికి ఒక శక్తివంతమైన చిహ్నంగా కూడా గుర్తుంచుకుంటానని వివరించారు.

"ఈ రోజు మీతో (ఐఏఎఫ్ చీఫ్‌నుద్దేశించి) ఉండటం నాకు దక్కిన గౌరవం. మీరు అందించిన ఆత్మీయ స్వాగతానికి, ఆతిథ్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తేజస్‌లో ప్రయాణించే ఈ అమూల్యమైన అవకాశానికి నేను ఎంతో కృతజ్ఞుడను. స్వదేశీ రక్షణ సామర్థ్యాలతో పుట్టిన విమానంగా, తేజస్ భారతదేశ సాంకేతిక ఆవిష్కరణలకు ప్రతీకగా నిలుస్తుంది. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమానికి ప్రతిరూపంగా ఉంటుంది. వీర్ గార్డియన్ మన రెండు దేశాల మధ్య జరుగుతున్న రెండో ద్వైపాక్షిక యుద్ధ విమాన విన్యాసం. " అని జపాన్ వైమానిక దళ చీఫ్ జనరల్ టకేహిరో మొరిటా పేర్కొన్నారు.

# యూపీలోని వీధుల్లో నడిచే మహిళను వేధించే సాహసం ఎవరూ చేయరు

ఉత్తర్‌ప్రదేశ్‌లో మహిళల భద్రతపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. యూపీలోని వీధుల్లో నడిచే మహిళను వేధించే సాహసం ఎవరూ చేయరని, అలా చేయడానికి ప్రయత్నించే వ్యక్తి తన మరణ శాసనంపై తానే సంతకం చేసుకున్నట్లు అవుతుందని హెచ్చరించారు. ఆదివారం లఖ్?నవూలో జరిగిన ఉత్తరప్రదేశ్ పోలీస్ శాఖలో కొత్తగా చేరిన సిబ్బందికి నియామక పత్రాల అందజేత అధికారిక కార్యక్రమంలో ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల విషయంలో కఠిన విధానంతో నేరస్థుల్లో భయాన్ని కలిగించిందని చెప్పారు. యూపీ పోలీసు వ్యవస్థ దేశవ్యాప్తంగా అధ్యయనం చేయదగిన ఒక పరిపాలనా నమూనాగా మారిందని ముఖ్యమంత్రి అన్నారు.



"ఈ రోజుల్లో, వీధిలో నడిచే ఒక ఆడపిల్లను వేధించే సాహసం ఎవరైనా చేస్తారా? ఎవరైనా అలా చేస్తే దాని పర్యవసానాలు ఏమిటో వారికి తెలుసు. ఒకవేళ ఆ పర్యవసానాలు ఏమిటో వారికి తెలియకపోతే, వారు తమ మరణ శాసనంపై తామే సంతకం చేసుకుంటున్నారని అర్థం చేసుకోవచ్చు. దీని గురించి వారికి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎందుకంటే యూపీ పట్ల ప్రజల దృక్పథంలో వచ్చిన మార్పునకు, ఈ కొత్త ఇమేజ్‌ను రూపొందించడానికి యూపీ పోలీసులే స్వయంగా కృషి చేశారు."

తన హయాంలో మతపరమైన అశాంతి పూర్తిగా తొలగిపోయిందని సీఎం యోగి వ్యాఖ్యానించారు. ఉత్తరప్రదేశ్‌లో అల్లర్లు అనేవి గతంలో మాటగా మారిపోయాయని అన్నారు. "యూపీలో అల్లర్లు జరగడం లేదా? అశాంతి లేదా? అని కొందరు అడుగుతుంటారు. లేదు, ఇప్పుడు అల్లర్లు జరగడం లేదు. అల్లర్లు ఎలా ఉండేవో ప్రజలు మర్చిపోకూడదనే ఉద్దేశంతో అప్పుడప్పుడు కేవలం 'మాక్ డ్రిల్స్' మాత్రమే నిర్వహిస్తుంటాం! అని వారికి చెబుతాను." ముఖ్యమంత్రి అన్నారు. "యూపీలో రోజూ అల్లర్లు చెలరేగేవి. కర్ఫ్యూలు నెలల తరబడి కొనసాగేవి. అలీగఢ్‌లో, మేరఠ్?లో అల్లర్లు జరిగాయి. ముజఫర్‌నగర్‌లో ఆరు నెలల పాటు అల్లర్లు నిర్విరామంగా కొనసాగాయి. సామాన్య పౌరులు, వ్యాపారుల సంగతి పక్కన పెట్టండి. ప్రభుత్వ అధికారులు, పోలీసు అధికారులు, చివరకు న్యాయవ్యవస్థకు కూడా మాఫియా ఒక సవాలుగా ఉండేది! ఒకవేళ మాఫియా కాన్వాయ్ వెళుతుంటే ముందు వారిని వెళ్లనిచ్చేందుకు న్యాయాధికారుల వాహనాలను ఆపేసేవారు. ఈ రోజు, ఏ గ్యాంగ్‌స్టర్ అయినా బహిరంగ జీపులో ఆయుధాలు ప్రదర్శిస్తూ బీభత్సం సృష్టించగలడా? ఈ రోజు, పండుగలకు ముందు అశాంతిని రెచ్చగొట్టడానికి ఎవరైనా ధైర్యం చేస్తారా? ఈ రోజు ఉత్తర ప్రదేశ్ వంటి రాష్ట్రంలో ఎవరైనా వరుస అల్లర్లను ప్రేరేపించగలరా? ఈ మొత్తం పరివర్తనకు యూపీ పోలీసులు కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు దేశవ్యాప్తంగా పరిపాలనా నమూనాల గురించి చర్చ నడిచినప్పుడల్లా, యూపీ పోలీస్? మోడల్? గురించి కూడా మాట్లాడుకోవడం మీరు గమనించే ఉంటారు."

ప్రభుత్వ నియామకాల్లో వ్యవస్థాగత అవినీతికి పాల్పడ్డారని గత ప్రభుత్వాలపైనా యూపీ సీఎం యోగి తీవ్ర విమర్శలు గుప్పించారు. ఒకప్పుడు మొత్తం పోలీసు నియామక వ్యవస్థే అపఖ్యాతి పాలైందని గుర్తుచేశారు. పరిపాలనా యంత్రాంగంపై ప్రజలకు నమ్మకాన్ని పునరుద్ధరించడానికి పారదర్శకమైన, ప్రతిభ ఆధారిత నియామక ప్రక్రియ అత్యవసరమని సీఎం యోగి స్పష్టం చేశారు. "గతంలో పరీక్షల విశ్వసనీయతపై నిరంతరం ప్రశ్నలు తలెత్తేవి. ప్రశ్నపత్రాల లీకేజీ ఘటనలు విపరీతంగా ఉండేవి. అంతేకాకుండా పరీక్ష ఒకరు రాస్తే నియామక పత్రం మరొకరు తీసుకునే దుస్థితిలో యూపీ పోలీస్ వ్యవస్థ ఉండేది! అసలు దరఖాస్తు చేసుకోని వారికి కూడా ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చేవారు. కానీ నిజమైన, అర్హులైన అభ్యర్థులకు మాత్రం నిరాశే మిగిలేది. దీనిపై సుదీర్ఘ విచారణలు జరిగినప్పటికీ, ఫలితం మాత్రం శూన్యం." అని యోగి ఆదిత్యనాథ్ అన్నారు.

# "ఓటర్ల తొలగింపు వెనుక అమిత్ షా ఉన్నారు"

ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కాంగ్రెస్ మరోసారి ఆరోపణలు చేసింది. వివిధ రాష్ట్రాల్లో భారీ సంఖ్యలో ఓటర్ల పేర్లు తొలగిస్తున్నారని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ పేర్కొన్నారు. తొలగించిన వారిలో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన, అణగారిన వర్గాలకు చెందినవారే ఎక్కువగా ఉన్నారని నిరూపించేందుకు ఆధారాలు ఉన్నాయని ఆయన అన్నారు. సర్‌ను 'అమిత్ షా ప్రేరేపిత ఓటర్ల తొలగింపు' ప్రక్రియగా కాంగ్రెస్ అభివర్ణించిందని తెలిపారు. దీనిని రాజ్యాంగంపై దాడిగా పేర్కొన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియను ఎన్నికల సంఘం 2025 జూన్‌లో బిహార్‌లో ప్రారంభించిందని జైరాం రమేశ్ తెలిపారు. అనంతరం 2025 నవంబర్‌లో తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో రెండో దశను చేపట్టిందని పేర్కొన్నారు. ఈ రెండు దశల్లో కలిపి 7.8 కోట్ల మంది ఓటర్ల పేర్లు తొలగించారని ఆయన ఆరోపించారు. ఎస్ఐఆర్‌కు ముందు ఉన్న ఓటర్ల జాబితాతో పోలిస్తే ఇది 13 శాతం తొలగింపు రేటు అని చెప్పారు. 2026 మధ్యకాలంలో 16 రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో మూడో దశ ప్రారంభమైందని తెలిపారు. ప్రస్తుతం మూడో దశలో 12 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించిన గణాంకాలను పరిశీలిస్తే, మొత్తం 36.06 కోట్ల మంది ఓటర్లలో 6.18 కోట్ల మంది పేర్లు తొలగించారని జైరాం రమేశ్ పేర్కొన్నారు. దీని ప్రకారం తొలగింపు రేటు 17 శాతానికి పైగా ఉందన్నారు. మరో 5.43 కోట్ల మంది ఓటర్లకు నోటీసులు జారీ చేసి, ఓటర్ల జాబితాలో తమ పేర్లు కొనసాగించేందుకు అదనపు పత్రాలు సమర్పించాలని కోరుతున్నారని తెలిపారు.

### మరో 15 శాతం మంది పేర్లకు ముప్పు

పత్రాలు సమర్పించాల్సిందిగా నోటీసులు అందుకున్న 5.43 కోట్ల మంది పేర్లు కూడా తొలగించే అవకాశం ఉందని జైరాం రమేశ్ అన్నారు. దీంతో మొత్తం 32 శాతం మంది ఓటర్లు, అంటే దాదాపు ప్రతి ముగ్గురిలో ఒకరు, ఇప్పటికే పేర్లు తొలగించిన లేదా తొలగింపు ముప్పును ఎదుర్కొంటున్న పరిస్థితిలో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఇంత భారీ స్థాయిలో పేర్లను తొలగించిన తర్వాత కూడా ఇంకా ధ్రువీకరణ అవసరమైన ఓటర్లు ఇంత పెద్ద సంఖ్యలో ఎలా ఉన్నారని జైరాం రమేశ్ ప్రశ్నించారు. ఈ గణాంకాలు సర్? ప్రక్రియలో నిర్మాణాత్మక లోపాలు ఉన్నాయనే విషయాన్ని చూపిస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. అయితే ఇవన్నీ కాంగ్రెస్ చేసిన ఆరోపణలేనని, ఎన్నికల సంఘం అధికారిక గణాంకాలతో వాటిని వేరు చేసి చూడాల్సి ఉంటుంది. ఎన్నికల సంఘం ప్రకారం మూడో దశలో 36.73 కోట్ల మంది ఓటర్లను ఇంటింటికీ వెళ్లి ధ్రువీకరించే ప్రక్రియ చేపట్టారు.

### రాష్ట్రాల వారీగా కాంగ్రెస్ ప్రస్తావించిన గణాంకాలు

సర్?లో భాగంగా పలు రాష్ట్రాల్లో పేర్ల తొలగింపు, తొలగింపు ముప్పు అధికంగా ఉందని కాంగ్రెస్ పేర్కొంది. జైరాం రమేశ్ వెల్లడించిన గణాంకాల ప్రకారం, దిల్లీలో 53.73 శాతం, చండీగఢ్‌లో 52.58 శాతం, ఝార్ఖండ్‌లో 39.57 శాతం, ఉత్తరాఖండ్‌లో 35.71 శాతం, మేఘాలయలో 35.36 శాతం, మహారాష్ట్రలో 33.88 శాతం, తెలంగాణలో 48.90 శాతం, కర్ణాటకలో 27.6 శాతం, హరియాణాలో 37.5 శాతం, ఒడిశాలో 23.67 శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 21.17 శాతం, పంజాబ్‌లో 15.23 శాతం ఉన్నాయని తెలిపారు.

కర్ణాటక, తెలంగాణ, ఝార్ఖండ్‌లో తొలగింపు ముప్పును ఎదుర్కొంటున్న ఓటర్ల జాబితాలను బహిరంగంగా అందుబాటులో ఉంచారని జైరాం రమేశ్ తెలిపారు. దీనివల్ల ఓటర్లు తమ పేర్లు ఆ జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించుకునే అవకాశం ఉందన్నారు. దిల్లీ ఈ జాబితాను సెప్టెంబర్ 19న ప్రజల ఒత్తిడి మేరకు మాత్రమే బహిరంగంగా అందుబాటులోకి తీసుకొచ్చిందని ఆయన ఆరోపించారు.

## మనవాళ్లు చైనాకు పట్టుబడ్డప్పుడు నా పనైపోయిందనుకున్నా



జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ తన ఉద్యోగ జీవితం తొలినాళ్లలో ఎదురైన ఓ క్లిష్టమైన సంఘటనను గుర్తుచేసుకున్నారు. చైనా సైన్యం తన బృందాన్ని అదుపులోకి తీసుకున్నప్పుడు, ఇక తన పనైపోయిందన్న ఆందోళనకు గురయ్యానని ఆయన వెల్లడించారు. ఐఐటీ రూర్కీ స్నాతకోత్సవంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించిన ఆయన, ఈ ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నారు. సిక్కిం భారత్‌లో విలీనమవుతున్న సమయంలో తాను యువ ఐపీఎస్ అధికారిగా అక్కడ ఇంటెలిజెన్స్ బాధ్యతలు చూసేవాడినని దోవల్ తెలిపారు. సరిహద్దుల్లో చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్ఏ) కదలికలపై నిఘా పెట్టడం తన విధుల్లో భాగమని చెప్పారు. ఆ క్రమంలో, సరిహద్దు ప్రాంతంలో నిఘా కోసం ఒక బృందాన్ని పంపానని, వారు సుమారు 8 రోజుల్లో తిరిగి రావాల్సి ఉందని పేర్కొన్నారు. అయితే, రోజులు గడుస్తున్నా వారి నుంచి ఎలాంటి సమాచారం రాలేదని దోవల్ వివరించారు. "5 రోజులు, 10 రోజులు, 15 రోజులు గడిచినా వారి ఆచూకీ తెలియలేదు. హిమపాతం వంటి ప్రమాదాలు జరిగినట్లు కూడా ఎక్కడా సమాచారం లేదు. దీంతో వృత్తిపరంగా, మానవతా దృక్పథంతో తీవ్ర ఆందోళనకు గురయ్యాను" అని అన్నారు. కొన్ని రోజుల తర్వాత హెడ్ క్వార్టర్స్ నుంచి ఫోన్ వచ్చిందని, తాను పంపిన బృందం చైనా కస్టడీలో ఉందని ఉన్నతాధికారి చెప్పినప్పుడు మరింత ఆందోళన చెందానని తెలిపారు. చర్చల అనంతరం చైనా ఆ బృందాన్ని తిరిగి భారత్‌కు అప్పగించిందని దోవల్ చెప్పారు. "కానీ, వారు తిరిగి వచ్చినప్పుడు మానసికంగా, శారీరకంగా పూర్తిగా కుంగిపోయి ఉన్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై విచారణ ప్రారంభం కావడంతో, చిన్న వయసులోనే తన కెరీర్ ముగిసిపోయిందని, మరో కొత్త ఉద్యోగం చూసుకోవాలని భావించినట్లు ఆయన గుర్తుచేసుకున్నారు. అయితే, విచారణలో అసలు వాస్తవం బయటపడింది. తన బృందానికి హెడ్ క్వార్టర్స్ నుంచి అందించిన మ్యాపులు, స్కెచ్‌లలో లోపాలు ఉన్నాయని, ఆ తప్పిదం కారణంగానే వారు దారి తప్పి చైనా భూభాగంలోకి వెళ్లారని తేలింది. దీంతో ఈ ఘటనలో తన తప్పేమీ లేదని నిరూపితమైనట్లు దోవల్ తన పాత జ్ఞాపకాలను పంచుకున్నారు.

## విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన బీజేపీ, ఆర్ఎస్ఎస్



బీజేపీ– ఆర్ఎస్ఎస్ దేశంలోని విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసి, అవినీతిమయం చేశాయని కాంగ్రెస్ పార్టీ ఆదివారం ఆరోపించింది. అయితే, వ్యవస్థలోని లోపాలపై జవాబుదారీతనం కోసం పరితపిస్తున్న విద్యార్థులకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్? గాంధీ అండగా నిలుస్తున్నారని స్పష్టం చేసింది. మధ్యప్రదేశ్‌లో బీజేపీకి కంచుకోట అయిన ఇండోర్‌లో శనివారం రాహుల్ గాంధీ నిర్వహించిన ఐదో విడత 'ఛాత్రోన్ కీ గూంజ్' సదస్సుపై కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్ జైరాం రమేశ్? ఎక్స్? వేదికగా స్పందించారు. విద్యార్థులను అణచివేస్తున్న ప్రస్తుత వ్యవస్థ వెనుక ఉన్నది బీజేపీ ఆర్ఎస్ఎస్ వాళ్లేనని ఆరోపించారు.

"విద్య, ఆర్థిక వ్యవస్థ, రాజకీయం ఇలా దేశంలోని ప్రతి రాజ్యాంగ సంస్థపై వారి నియంత్రణ ఉంది. వారు విద్యా వ్యవస్థను గుల్లగా మార్చి, అవినీతిమయం చేశారు. విద్యార్థులను అణచివేస్తున్న ఈ వ్యవస్థ రహస్యాన్ని రాహుల్ గాంధీ శనివారం జరిగిన కార్యక్రమంలో బయటపెట్టారు. విద్యార్థులు ప్రశ్నలు అడుగుతారని, జవాబుదారీతనం కోరతారని ఆ వ్యవస్థ భయపడుతోంది. కానీ, ఇప్పుడు రాహుల్ గాంధీ వారికి అండగా నిలబడడంతో విద్యార్థుల్లో భయం తొలగిపోయింది. ప్రస్తుతం వారి గొంతు దేశవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తోంది."

### రాహుల్ గాంధీ ఏమన్నారంటే?

దేశం నుంచి ద్వేషాన్ని తరిమిగొట్టగలిగేది అంధ భక్తులు కాదని, ఆ పని కేవలం విద్యార్థులవల్లే అవుతుందని రాహుల్? గాంధీ స్పష్టం చేశారు. ఛాత్రోం కీ గూంజ్? ఐదో కార్యక్రమంలో భాగంగా మధ్యప్రదేశ్?లోని ఇండోర్?లో శనివారం విద్యార్థులతో సమావేశమయ్యారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీలకు మద్దతుగా నిలుస్తున్న వారిని అంధ భక్తులుగా ఆయన అభివర్ణించారు. యావద్దేశం వ్యవస్థ గుప్పిట్లో ఉందని, విద్యార్థులు ప్రశ్నించడాన్ని అది కోరుకోవట్లేదని రాహుల్ వ్యాఖ్యానించారు. ఏ దేశానికైనా యువతే భవితవ్యమని, వారు లేకుండా దేశాలేవీ బలపడలేవని స్పష్టం చేశారు. దేశంలో 10 లక్షల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, లక్ష పాఠశాలలు మూతపడ్డాయని దుయ్యబట్టారు. యూపీఏ సర్కారు ఉన్నప్పుడు విద్య కోసం 4.6% బడ్జెట్‌ను కేటాయిస్తే, ప్రస్తుత ప్రభుత్వం 2.6 శాతం కేటాయించిందని ధ్వజమెత్తారు. అలాగే, సోషల్ మీడియా సహా అన్నింటినీ జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ నియంత్రిస్తున్నారని, నిఘా కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎంపీపీఎస్సీలో అక్రమాలను ప్రశ్నిస్తే తమపై కేసు నమోదు చేసి జైలుకు పంపారని దేవాస్‌కు చెందిన ఓ విద్యార్థి తెలిపారు. మధ్యప్రదేశ్‌లో నియామక పరీక్షలకు సంబంధించిన 13 శాతం కోటాను నిలిపివేసిన అంశాన్ని పలువురు విద్యార్థులు రాహుల్?తో పంచుకున్నారు. దేశ రాజకీయ, సంస్థాగత, ఆర్థిక అంశాలపై ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్, ఆర్ఎస్ఎస్ చీఫ్? మోహన్ భాగవత్, పారిశ్రామికవేత్తలు గౌతమ్ అదానీ, ముకేశ్ అంబానీలు నియంత్రణను కలిగి ఉన్నారని ఆరోపించారు.

### మోదీపై చేసిన విమర్శలను ఖండించిన బీజేపీ

ఇదిలా ఉండగా, ఛాత్రోం కీ గూంజ్ కార్యక్రమంలో ప్రధాని మోదీని లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్? చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా మండిపడింది. కాంగ్రెస్? క్షమించరాని నీచ స్థాయికి దిగజారిందని బీజేపీ అధికార ప్రతినిధి యాసర్? జిలానీ ఆదివారం ఆరోపించారు. గతంలో నిర్వహించిన ఒక ర్యాలీలో మోదీ తల్లి పట్ల, మాతృత్వం పట్ల గౌరవాన్ని అపహాస్యం చేశారని మండిపడ్డారు. అలాగే ఇండోర్? జరిగిన వ్యాఖ్యలు అనుచితమైనవని, దాన్ని ప్రజలు ఎప్పటికీ క్షమించరని వ్యాఖ్యానించారు. అయితే, ఈ ఆరోపణలను కాంగ్రెస్? తీవ్రంగా ఖండించింది. ఛాత్రోం కీ గూంజ్? కార్యక్రమంలో మోదీ తల్లి గురించి ఎవరూ తప్పుగా మాట్లాడలేదని కాంగ్రెస్? నాయకుడు రాకేశ్? సిన్హా తెలిపారు. ఆమె అందరికి తల్లి వంటివారని పేర్కొన్నారు.

# కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం దుష్ప్రచారం చేస్తున్నారు

-మొదటిపేజీ తరువాయి

నిలుస్తుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాల ఆశీస్సులతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని పొంగులేటి పేర్కొన్నారు. సామాజిక న్యాయం, పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వాల ప్రధాన ప్రాధాన్యతలని అన్నారు. భూసంస్కరణలు, భూ పంపిణీ వంటి చారిత్రక నిర్ణయాలతో నిరుపేద దళితులకు భూములు ఇచ్చి హక్కులు కల్పించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని తెలిపారు. తెలంగాణ ప్రాంతంలో సుమారు 25 లక్షల ఎకరాల భూమిని దళితులకు, 2 లక్షల ఎకరాల పోడు భూములను గిరిజనులకు పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని పేర్కొన్నారు. అధికారంలోకి వస్తే దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి మోసం చేసిన 'దొర' కేసీఆర్ మాటలను నమ్మవద్దని ఆయన ప్రజలను కోరారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు చెందిన ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌పై విచారణ జరుపుతామని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించిన నేపథ్యంలో ఈ వివాదం



మొదలైంది. ఈ ఫామ్‌హౌస్ దాదాపు 700 ఎకరాల్లో విస్తరించి ఉందని, అందులో 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని ముఖ్యమంత్రి ఆరోపించారు. ఈ క్రమంలోనే ఎర్రవల్లి గ్రామానికి చెందిన 120 మంది దళిత రైతులకు రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేశారు. భూ యాజమాన్య హక్కులకు సంబంధించిన పత్రాలతో హాజరుకావాలని ఆ నోటీసుల్లో పేర్కొనడంతో దళితుల్లో ఆందోళన మొదలైంది.

ఈ నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. "ప్రభుత్వం మీ భూమిలో అంగుళం కూడా తీసుకోదు. మీ భూములను స్వాధీనం చేసుకునే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి లేదు. మీ భూముల విషయంలో ఎలాంటి భయం, ఆందోళన అవసరం లేదు. ప్రజల ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది" అని దళితులకు భరోసా ఇచ్చారు. భూ రికార్డుల పరిశీలన, సర్వే, భూ సమస్యల పరిష్కారం వంటి ప్రక్రియలను భూములు లాక్కోవడంగా చూడటం సరికాదని ఆయన హితవు పలికారు. ప్రజల భూ హక్కులను స్పష్టంగా నమోదు చేయడం, వివాదాలను పరిష్కరించడం, వారి హక్కులకు రక్షణ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు.

కొంతమంది శక్తిమంతమైన వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం దళితులను రెచ్చగొట్టేందుకు ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తూ భయాందోళనలు సృష్టిస్తున్నారని మంత్రి ఆరోపించారు. వాస్తవాలు తెలుసుకోకుండా ఇలాంటి ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్య చట్టబద్ధంగా, పారదర్శకంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

# ఉపాధి కల్పనలో 'కోదాడ మెగా జాబ్ మేళా' మైలురాయి

హైదరాబాద్: విద్యావంతులైన గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను చేరువ చేయాలన్న లక్ష్యంతో నిర్వహించిన కోదాడ మెగా జాబ్ మేళా విజయవంతమైంది. రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చొరవతో సుమారు 350 కంపెనీలు ఒకే వేదికపైకి రాగా, 30 వేల మందికిపైగా ఉద్యోగార్థులు నమోదు చేసుకున్నారు. వివిధ దశల్లో నిర్వహించిన ఇంటర్వ్యూల అనంతరం 5,725 మంది అభ్యర్థులు తదుపరి నియామక ప్రక్రియకు షార్ట్‌లిస్ట్ అయ్యారు.

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతిరెడ్డి నేతృత్వంలో సెప్టెంబర్ 19న నిర్వహించిన ఈ భారీ నియామక కార్యక్రమం గ్రామీణ నిరుద్యోగ సమస్యను ప్రధానాంశంగా తీసుకుంది. భౌగోళిక దూరం, ఉద్యోగ సమాచార లోపం, ఆర్థిక పరిమితుల కారణంగా ప్రముఖ సంస్థలను చేరుకోలేకపోతున్న గ్రామీణ యువతకు స్థానికంగానే అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో ఈ మేళాను నిర్వహించారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన యువత ఈ మేళాలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సమాచార సాంకేతికత, ఫార్మా, తయారీ, వైద్య ఆరోగ్య రంగం, బ్యాంకింగ్, రిటైల్‌తోపాటు వివిధ రంగాలకు చెందిన సంస్థలు అభ్యర్థుల విద్యార్హతలు, నైపుణ్యాలను పరిశీలించి ప్రత్యక్ష ఇంటర్వ్యూలు నిర్వహించాయి. గ్రామీణ కుటుంబాలు ఎన్నో త్యాగాలు చేసి తమ పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తున్నప్పటికీ, వారికి సరైన సమయంలో ఉద్యోగ సమాచారం అందడం లేదని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.

ఇంజినీరింగ్, ఫార్మసీ, మేనేజ్‌మెంట్, పాలిటెక్నిక్ తదితర కోర్సులు పూర్తి చేసిన యువత ఉద్యోగ అవకాశాలను గుర్తించడం, సంస్థలను సంప్రదించడం, ఇంటర్వ్యూల కోసం పదేపదే నగరాలకు వెళ్లడం వంటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వివరించారు. ఒక యువకుడి గ్రామ చిరునామా లేదా కుటుంబ ఆర్థిక పరిస్థితి అతని ఉద్యోగ అవకాశాలకు అడ్డంకిగా మారకూడదన్నదే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు.

అర్హులైన ఉద్యోగుల కోసం ఎదురుచూస్తున్న కంపెనీలు, తొలి



అవకాశం కోసం నిరీక్షిస్తున్న గ్రామీణ యువతను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా వారి మధ్య ఉన్న అంతరాన్ని ఈ మేళా తగ్గించిందన్నారు. అభ్యర్థులు తమ విద్యార్హతలు, నైపుణ్యాలను నేరుగా సంస్థల ప్రతినిధుల ముందు ప్రదర్శించడంతోపాటు సంఘటిత రంగంలో ఉద్యోగాలు పొందేందుకు అవసరమైన అర్హతలు, నైపుణ్యాలపై అవగాహన పొందారని తెలిపారు.

గత ఏడాది హుజూర్‌నగర్‌లో నిర్వహించిన జాబ్ మేళా అనుభవానికి కొనసాగింపుగా కోదాడలో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృత స్థాయిలో చేపట్టారు. పారిశ్రామికవేత్తలు, విద్యాసంస్థలు, ఐదు జిల్లాల అధికార యంత్రాంగంతో ముందస్తుగా సమన్వయం చేసుకుని యువతను పెద్ద ఎత్తున సమీకరించారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఈ కార్యక్రమానికి సహకారం అందించాయి.

జాబ్ మేళాలో పాల్గొన్న యువతను ఉద్దేశించి శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ, గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలను చేరువ చేయడంలో కోదాడ మెగా జాబ్ మేళా రాష్ట్రంలో ఒక మైలురాయిగా నిలుస్తుందని ప్రశంసించారు. ఒకే వేదికపైకి సుమారు 350 కంపెనీలను తీసుకురావడం అసాధారణమైన ప్రయత్నమన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఇటువంటి భారీ ఉద్యోగ మేళాలను నిర్వహించి యువత నివసిస్తున్న ప్రాంతాలకు చేరువలోనే ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఐటీ--పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రోడ్లు--భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తదితరులు జాబ్ మేళాలో పాల్గొన్నారు. కంపెనీల ప్రతినిధులు, ఉద్యోగార్థులతో వారు మాట్లాడి, ఉద్యోగ అవకాశాలు పొందిన అభ్యర్థులను అభినందించారు.

# ఖైరతాబాద్, బాలాపూర్ వద్ద భారీ రద్దీ గణనాథుల దర్శనానికి బారులు తీరిన భక్తులు

ఖైరతాబాద్ బడా గణేశ్ దర్శనానికి భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఆదివారం సెలవు కావడంతో మహాగణపతిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. ఈ ఒక్కరోజే లక్షమందికిపైగా భక్తులు దర్శించుకునే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. బడా గణేశ్ దర్శనానికి 2 కిలోమీటర్ల మేర భక్తులు క్యూ కట్టారు. వృద్ధులు, చిన్నారులు మహాగణపతి దర్శనానికి రావద్దని ఉత్సవ నిర్వాహకులు విజ్ఞప్తి చేస్తున్నారు. దర్శనానికి నాలుగు గంటల సమయం పడుతోంది. భక్తులు అసౌకర్యానికి గురికాకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

### ఖైరతాబాద్ గణేశుడుని దర్శించుకున్న మంత్రి పొన్నం

మంత్రి పొన్నం ప్రభాకర్‌తోపాటు పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. రోజురోజుకూ భక్తుల సంఖ్య పెరుగుతోం దని మంత్రి తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా భక్తుల రద్దీకి తగ్గట్లు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించినట్లు పొన్నం వెల్లడించారు. భగవంతుడి కృపతో రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరినట్లు తెలిపారు. తెలంగాణలో వర్షాలు కురవాలని, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఇక్కడికి వచ్చే భక్తులు కోరుకోవాలని పొన్నం విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్‌లో ఖైరతాబాద్ గణేశుడు తర్వాత అంతటి ప్రసిద్ధి బాలాపూర్ గణపయ్యకే దక్కుతుంది. అత్యంత ప్రసిద్ధి చెందిన బాలాపూర్ గణేశ్ మండపానికి భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఈ ఏడాది ఇక్కడ పూరీ జగన్నాథుడి ఆలయం నమూనాలో 18 అడుగుల వినాయకుడు భక్తులకు దర్శనమిస్తున్నాడు. 18 అడుగుల గణనాథుడి విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. గతంలో



బాలాపూర్?లో తిరుపతి, అరుణాచలం, అయోధ్య రామమందిరం తదితర ఆలయాల నమూనాల్లో గణేశుడు కొలువు దీరిన విషయం తెలిసిందే. రోజూ ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు భక్తుల దర్శనా లకు అనుమతినిస్తుండటంతో, స్వామివారిని దర్శించుకోవ డానికి, ప్రత్యేక పూజల్లో పాల్గొనడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి క్యూలైన్లలో వేచి ఉంటున్నారు. ఈ రోజు ఆదివారం కావడంతో బాలాపూర్ స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులు అసౌకర్యానికి గురికాకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు.

## నేను వాళ్లూ, వీళ్లూ వదిలిన బాణాన్ని కాదు

తాను వాళ్లూ వీళ్లూ వదిలిన బాణాన్ని కాదని, దశాబ్దాలుగా అధికారానికి, విద్యకు దూరంగా ఉన్న బహుజనుల బాణాన్ని అని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. యువత, బహుజనుల హక్కుల కోసం ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌తో అయినా కొట్లాడటానికి సిద్ధమని ఆమె ప్రకటించారు. వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో ఆదివారం నిర్వహించిన 'పాంచజన్య సంకల్ప సభ'లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభకు ముందు కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా వేదిక వద్దకు చేరుకున్న కవిత, తన రాజకీయ వైఖరిని వివరిస్తూ ప్రత్యర్థులపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "నన్ను కాంగ్రెస్ వదిలిన బాణమని బీఆర్ఎస్ వాళ్లు, కేసీఆర్ వదిలిన బాణమని రేవంత్‌రెడ్డి అంటున్నారు. మరికొందరు తలకాయ లేనివాళ్లు బీజేపీ బాణమని మాట్లాడుతున్నారు. కొడంగల్ గడ్డపై నుంచి నేను ఒక్కటే చెబుతున్నా. నేను తెలంగాణ బహుజనుల బాణాన్ని. యువజనుల యుద్ధ నినాదాన్ని. అంబేద్కర్ వాదాన్ని, మహాత్మ జ్యోతిబా ఫులే ఆత్మగౌరవ నినాదాన్ని నేను" అని కవిత ఉద్ఘాటించారు. ఒక మహిళ ఎవరి మద్దతు లేకుండా రాజకీయంగా నిలబడగలదని నిరూపించేందుకే ఇక్కడికి వచ్చానని, ప్రజలు తనకు ధైర్యం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కవిత విమర్శలు చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని గట్టు, కేటీ దొడ్డి మండలాల్లో అక్షరాస్యత రేటు అఫ్ఘనిస్తాన్‌తో సమానంగా ఉందని, గతంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన రేవంత్ రెడ్డి అప్పుడు ఏం చేశారని నిలదీశారు. దేశంలో మహిళలను మహారాణులుగా కీర్తిస్తారని, కానీ వంటింట్లోని గిన్నెల మీద కూడా మగవాళ్ల పేర్లే ఉంటాయని ఆవేదన వ్యక్తం చేశారు. 29 రాష్ట్రాలున్న దేశంలో కేవలం ఒక్క రాష్ట్రానికి మాత్రమే మహిళ ముఖ్యమంత్రిగా ఉన్నారని గుర్తుచేశారు. బహుజనులు, మహిళలు, యువత రాజకీయంగా ఎదిగేందుకు తన పోరాటం కొనసాగుతుందని కవిత తెలిపారు.

## '120' స్పీడ్‌తో గాల్లో కలుస్తున్న ప్రాణాలు

-మొదటిపేజీ తరువాయి

నిలపడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. వెనక నుంచి వేగంగా వస్తున్న వాహనాలు నిలిచి ఉన్న వాహనాలను ఢీ కొనడంతోనే అనేక మంది మరణిస్తున్నట్లు తెలుస్తోంది.

ఇంకో వైపు డ్రైవర్లు వాహనాలు నడిపే సమయంలో నిద్ర మత్తులోకి జారుకోవడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రధానంగా ఓఆర్ఆర్‌పై వేగాన్ని 120 కి.మీలకు పెంచడంతో అంతే వేగంగా ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. ముఖ్యంగా వాహనాలను రహదారి పక్కన నిలిపే విషయంలో భద్రతా చర్యలు తీసుకోవాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

### వాహనాలను వేగంగా నడపటంతో ప్రమాదాలు

ఓఆర్ఆర్‌పై కొన్నిసార్లు వేగంగా నడుపుతున్న లారీలను అకస్మాత్తుగా నిలపడం వల్ల కూడా అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయి. మరోవైపు గచ్చిబౌలి నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి ఓఆర్ఆర్‌లో వెళ్తున్న కొందరు, వేగంగా కార్లను, వాహనాలను నడపడంతో ప్రమాదాలకు కారణమవుతున్నారు. కొన్నిచోట్ల సర్వీస్ రోడ్డు నుంచి ఔటర్ రింగ్ రోడ్డులోకి వచ్చేటప్పుడు వాహదారులు సిగ్నల్ వ్యవస్థను ఉపయోగించకుండా దూసుకురావడంతో చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఔటర్ ప్రాంతంలో చెట్ల నరికివేత సమయంలో సంబంధిత హెచ్చరిక వ్యవస్థలను కూడా వినియోగించడం లేనట్లు వాహనదారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే హైవే సిబ్బంది రోడ్డు పక్కన వాహనాలను నిలిపి ఉంచడం కూడా ప్రమాదాలకు కారణమవుతోంది.

### ఎక్కువ ప్రమాదాలు అక్కడే

ఈ సంవత్సరం మార్చి నెలలో మేడ్చల్ జిల్లా శామీర్‌పేట ఓఆర్ఆర్ ఎగ్జిట్-7 దగ్గర కొందరు రోడ్డు పక్కన తమ వాహనాలను నిలిపి భోజనం చేస్తున్నారు. అయితే వెనక నుంచి వచ్చిన కంటైనర్? లారీ వీరిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. ఈ మార్గంలోని ట్రామా కేర్ సెంటర్ల పరిధిలోనే నిత్యం ప్రమాదాలు జరుగుతాయని అక్కడి సిబ్బంది, స్థానికులు చెబుతున్నారు.

### ప్రమాదకర మలుపులు ఉండటంతో

శంషాబాద్ కాల్ సెంటర్‌కు సమాచారం అందిన పది నిమిషాల్లోనే ఘటనా స్థలానికి చేరుకొని సేవలందిస్తామని అక్కడి సిబ్బంది చెబుతున్నారు. ఒక్కో షిఫ్టులో ఇద్దరు ఎమర్జెన్సీ పారామెడికల్ సిబ్బంది, ఒక హెల్పర్, డ్రైవర్ పని చేస్తున్నారు. ఈ రహదారిపై ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాల్లో ప్రమాదకర మలుపులు ఉన్నాయి. దీంతో భారీ వాహనాలు, ట్రక్కులు బోల్తా పడుతున్న ఘటనలు నమోదవుతున్నాయి. మేడ్చల్ ఎగ్జిట్ గేట్ వద్ద ఈ పరిస్థితిని గమనించిన అధికారులు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడంతో ఇక్కడి ప్రమాదాలు కాస్త తగ్గుముఖం పట్టాయి. మిగతా ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేస్తే బాగుంటుందని వాహనదారులు కోరుతున్నారు.

## అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు



-మొదటిపేజీ తరువాయి

చేపట్టనున్నారు. ఇక్కడ మొత్తం 480 ఫ్లాట్లను నిర్మించనున్నారు. నాలెడ్జ్ సిటీ లాంటి ప్రధాన ప్రాంతంలో మార్కెట్లో దాదాపు రూ.50 లక్షలు విలువ చేసే ఒక్కో ఫ్లాట్‌ను కేవలం రూ.6 లక్షలకే ప్రభుత్వం అందించనుంది. భూమి ఖర్చును పూర్తిగా భరిస్తున్న సర్కార్, ఒక్కో ఫ్లాట్‌కు రూ.5 లక్షల చొప్పున సబ్సిడీని అందిస్తోంది. కాగా రేపు మధ్యాహ్నం 3.30 గంటలకు జరిగే శంకుస్థాపన కార్యక్రమానికి లబ్ధిదారులు కుటుంబ సమేతంగా హాజరుకావాలని హౌసింగ్ బోర్డు అధికారులు విజ్ఞప్తి చేశారు.

### డబుల్ బెడ్‌రూం ఇళ్లపైనా కీలక ఆదేశాలు

హైదరాబాద్ క్యూర్ పరిధిలోని అసంపూర్తిగా ఉన్న 26 ప్రాంతాల్లో 21 వేల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం పూర్తయిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ఈ నెల చివరి నాటికి ఈ ఇళ్లకు లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. సచివాలయంలో శనివారం హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, గృహనిర్మాణ, జలమండలి, విద్యుత్ శాఖల అధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా నిర్వహించారు.

### వారికే ఇళ్లు కేటాయించాలి

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపికను ఈ నెల 30వ తేదీలోపు అత్యవసర ప్రాతిపదికన లక్కీ డ్రా ద్వారా చేపట్టాలని మంత్రి పొంగులేటి అధికారులకు సూచించారు. ఈ ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, లబ్ధిదారుల వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల సముదాయాలకు 5 నుంచి 7 కిలోమీటర్ల పరిధిలో నివసిస్తున్న వారిని మాత్రమే ఎంపిక చేయాలని సూచించారు. ఈ ప్రాంతాల్లో తాగునీరు, విద్యుత్, పారిశుధ్య సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. జలమండలి, గ్రామీణ నీటి సరఫరా (ఆర్‌డబ్ల్యూఎస్), విద్యుత్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. అక్టోబర్ చివరి నాటికి మౌలిక సదుపాయాల ఏర్పాటు పూర్తి కావాలని ఆదేశించారు. "డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో అనర్హులు ఉంటే అధికారులు వెంటనే వారిని తొలగించాలి. కేటాయించిన ఇళ్లలో నివసించని వారికి తుది నోటీసులు జారీ చేయాలి. స్పందించని వారి కేటాయింపులను రద్దు చేసి, ఆ యూనిట్లను అర్హులైన వారికి తిరిగి కేటాయించాలి. క్యూర్ పరిధిలో ఇప్పటికే ఇంటి స్థలాలు ఉన్న సుమారు 9 వేల మంది అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నాము. ఇన్‌ఛార్జ్ మంత్రులు, స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో లబ్ధిదారులను ఎంపిక చేసి, వారికి మంజూరు పత్రాలను అందజేయాలి"

## బిజినెస్

### చంద్రశేఖరన్ నియామకం చెల్లుబాటు కాదు: టాటా ట్రస్ట్స్




దిల్లీ: టాటా గ్రూపులో ముసలం రోజురోజుకూ తీవ్రమవుతోంది. టాటా సన్స్ (ఝుంశీఅం) బోర్డు సమావేశంలో ఎన్. చంద్రశేఖరన్‌ను మరో ఐదేళ్ల కాలానికి ఛైర్మన్‌గా పునర్నియమిస్తూ తీసుకున్న నిర్ణయం చట్టవిరుద్ధమని, అది చెల్లుబాటు కాదని టాటా ట్రస్ట్స్ వాదిస్తోంది. ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ ప్రకారం ట్రస్ట్–నామినేటెడ్ డైరెక్టర్ల మెజారిటీ సమ్మతి అవసరం అని పేర్కొంది.

సెప్టెంబర్ 17న జరిగిన టాటా సన్స్ బోర్డు సమావేశంలో బోర్డు డైరెక్టర్లు ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా చంద్రశేఖరన్ పునర్నియామకాన్ని ఆమోదించారు. అయితే, బోర్డులో అతిపెద్ద వాటాదారు అయిన టాటా ట్రస్ట్స్ ఈ పునర్నియామకాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. టాటా సన్స్‌లో సుమారు మూడింట రెండు వంతుల వాటా కలిగిన టాటా ట్రస్టులకు ఛైర్మన్‌గా ఉన్న నోయల్ టాటా.. చంద్రశేఖరన్ పదవీకాలం పొడిగింపునకు వ్యతిరేకంగా ఓటు వేశారు. బోర్డులోని టాటా ట్రస్టుల నామినీ అయిన వేణు శ్రీనివాసన్ మాత్రం చంద్రశేఖరన్ పదవీకాలం పొడిగింపునకు మద్దతు తెలిపారు.

బోర్డు సమావేశంలో ఎలాంటి ప్రతిష్టంభన లేదని టాటా ట్రస్ట్స్ పేర్కొంది. ట్రస్ట్స్ నామినేట్ చేసిన ఇద్దరు డైరెక్టర్లలో ఒకరు వ్యతిరేకంగా ఓటు వేశారు కాబట్టి తీర్మానం చట్టబద్ధంగా ఆమోదం పొందలేదని ఓ ప్రకటనలో పేర్కొంది. "టాటా సన్స్ బోర్డులో ఇద్దరు టాటా ట్రస్ట్స్ నామినీలు ఉన్నారు. ఇద్దరిలో మెజారిటీ అంటే ఇద్దరు. ఒకరు కాదు. సెప్టెంబర్ 17న ఒక డైరెక్టర్ తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు వేశారు. అందువల్ల ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ ప్రకారం టాటా ట్రస్టుల నామినీ డైరెక్టర్ల అనుకూల మద్దతు లభించలేదు. కాబట్టి తీర్మానం పూర్తిగా ఆమోదం పొందలేదు" అని టాటా ట్రస్ట్స్ పేర్కొంది. టాటా సన్స్‌లో టాటా ట్రస్ట్స్‌కు 66 శాతం వాటా ఉంది.

బోర్డు గణనతో సంబంధం లేదని, ఆర్టికల్స్ ట్రస్ట్–నామినేటెడ్ డైరెక్టర్లకు ప్రత్యేక అధికారాలు ఉంటాయని టాటా ట్రస్ట్స్ చెబుతోంది. "ఓటు ఫలితం 4:1గా ఉన్నా లేదా ఇంకో సంఖ్య ఉన్నా సంబంధం లేదు. ఒక నిబంధనకు లోబడి తీర్మానం జరిగిందా? లేదా అనేది ముఖ్యం. తాజా ఉదంతంలో అలా జరగలేదు" అని ట్రస్ట్స్ పేర్కొంది. కాస్టింగ్ ఓటు వాదననూ టాటా ట్రస్ట్స్ తిరస్కరించింది. మొత్తం బోర్డు స్థాయిలో ఓట్లు సమానంగా వచ్చినప్పుడు మాత్రమే ఛైర్మన్ స్థానంలో నోయల్ టాటా కాస్టింగ్ ఓటు వాడుకలోకి వస్తుందని స్పష్టం చేసింది. మాజీ ఛైర్మన్ సైరస్ మిస్త్రీ తొలగింపునకు సంబంధించిన వ్యాజ్యం సందర్భంగా టాటా సన్స్ ఇవే నిబంధనలను సమర్థించుకున్న విషయాన్ని ప్రస్తావించిందని టాటా ట్రస్ట్స్ గుర్తుచేసింది.

# ఈపీఎఫ్ వేతన పరిమితి పెరిగింది.. మరి బీమా మాటేంటి..?

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19: ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్) వేతన గరిష్ఠ పరిమితి నెలకు రూ.15,000 (బేసిక్ పే, డియర్‌నెస్ అలవెన్స్–డీఏ కలిపి) నుంచి రూ.25,000కు పెరిగిన విషయం తెలిసిందే. అయితే ఇందుకు తగ్గట్టుగా ఈపీఎఫ్ సబ్‌స్క్రైబర్లకు ఎంప్లాయీస్ డిపాజిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ (ఈడీఎల్ఐ) స్కీం కింద అందే జీవిత బీమా ప్రయోజనాన్ని మాత్రం కేంద్రం పెంచలేదు. దీంతో ఉద్యోగ భవిష్య నిధి ఖాతాదారులు రూ.3.5 లక్షలదాకా బీమా కవరేజీని నష్టపోవాల్సి వస్తున్నది.

**ఈడీఎల్ఐ అంటే?**

ఈపీఎఫ్‌లో ఖాతా ఉన్న ప్రతి ఒక్కరికీ అందే ఉచిత జీవిత బీమా సౌకర్యమే ఈడీఎల్ఐ. సర్వీస్‌లో ఉండగా మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు/నామినీలకు ఈ బీమా సొమ్ము అందుతుంది. ఈ బీమాకు ఉద్యోగి పనిచేస్తున్న సంస్థనే నెలనెలా ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లిస్తుంది. మొన్నటిదాకా ఇది గరిష్ఠంగా రూ.75 (నెలవారీ బేసిక్ పే, డీఏలో 0.5 శాతం)గా ఉన్నది. ఇప్పుడు రూ.125కు పెరిగింది. ఇటీవల ఈపీఎఫ్ వేతన గరిష్ఠ పరిమితి రూ.15,000 నుంచి రూ.25,000కు పెరుగడమే కారణం. అయినప్పటికీ మోదీ సర్కార్ మాత్రం ఈడీఎల్ఐ కవరేజీ పెంపు ఊసే ఎత్తడం లేదు.

ఇదీ సంగతి..

ప్రస్తుతం ఈడీఎల్ఐ ప్లాన్ కింద ఉద్యోగికి కనీస ఇన్సూరెన్స్ కవరేజీ రూ.2.5 లక్షలుగా, గరిష్ఠ బీమా రూ.7 లక్షలుగా ఉన్నది. ఉద్యోగి జీతం, ఈపీఎఫ్ బ్యాలెన్స్‌లపై ఇది ఆధారపడి ఉంటుంది. నిజానికి 2014కు ముందు ఈపీఎఫ్ వేతన గరిష్ఠ పరిమితి నెలకు రూ.6,500గానే ఉండేది. అప్పుడు ఈడీఎల్ఐ స్కీం ద్వారా బీమా ప్రయోజనం కూడా రూ.1.55 లక్షలే. 2014 సెప్టెంబర్‌లో వేతన గరిష్ఠ పరిమితి రూ.15,000కు పెరిగింది. అప్పుడే బీమాను కూడా రూ.6 లక్షలకు ప్రభుత్వం ప్రత్యేకంగా పెంచింది.




ఇక 2021 ఏప్రిల్‌లో బీమాను మాత్రమే సెపరేట్ నోటిఫికేషన్ ద్వారా రూ.7 లక్షలకు పెంచారు. అయితే ఇప్పటికీ అది అలాగే ఉన్నది. దీంతో ఇప్పుడు వేతన గరిష్ఠ పరిమితి రూ.10,000 పెరిగినందున, ఆ మేరకు బీమా ప్రయోజనాన్నీ పెంచాలన్న డిమాండ్లు వస్తున్నాయి. ఒకవేళ పెంచితే గరిష్ఠ బీమా రూ.10.50 లక్షలకు చేరే వీలున్నది. లేకపోతే రూ.7 లక్షలకే పరిమితమై.. ఉద్యోగుల కుటుంబాలు రూ.3.50 లక్షలు కోల్పోవాల్సి వస్తుంది.

పొదుపునకు మద్దతివ్వాలి

ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ అనేది ఉద్యోగుల సంక్షేమం గురించేనని, ఇందులో ప్రయోజనాలు శ్రామికుల పొదుపునకు దోహదం చేస్తాయని పలువురు ఆర్థిక నిపుణులు గుర్తుచేస్తున్నారు. ఆర్థిక మందగమనం, ద్రవ్యోల్బణం దృష్ట్యా ఈడీఎల్ఐ బీమా కవరేజీని కూడా పెంచాలని కేంద్ర ప్రభుత్వ పెద్దలకు వారు సూచిస్తున్నారు. ఉద్యోగి మరణం తర్వాత వారి కుటుంబ సభ్యులకు అందే ఈ పరిహారం విషయంలో మోదీ సర్కార్ లెక్కలు వేయడం సరికాదని, వెంటనే ఈపీఎఫ్ వేతన గరిష్ఠ పరిమితికి తగ్గట్టుగా ఈడీఎల్ఐ బీమా ప్రయోజనాన్నీ పెంచేలా ఓ నోటిఫికేషన్ విడుదల చేయాలని అంటున్నారు.

ఈడీఎల్ఐ బీమా లెక్కింపు ఇలా..

**రూ.15,000 (బేసిక్ పే, డీఏ)35=రూ.5.25 లక్షలు**

రూ.5.25 లక్షలు౦రూ.1.75 లక్షలు (ఉద్యోగి పీఎఫ్ బ్యాలెన్స్ సగటు (గరిష్ఠంగా 3.5 లక్షలు)లో 50 శాతం లేదా గరిష్ఠంగా రూ.1.75 లక్షలు)=రూ.7 లక్షలు

నోట్: బీమా ప్రయోజనం అందే సమయంలో ఉద్యోగి పీఎఫ్ బ్యాలెన్స్ సగటు తక్కువగా ఉంటే అందులో 50 శాతాన్నే పరిగణనలోకి తీసుకుని చెల్లింపులుంటాయి. ఇల్లు, చదువు, ఆరోగ్య సమస్యలు తదితర అవసరాల నిమిత్తం చాలామంది తమ పీఎఫ్ సొమ్ము నుంచి పాక్షిక ఉపసంహరణలు తీసుకుంటున్నది చూస్తూనే ఉన్నాం. అలాగే బేసిక్ పే, డీఏ (డీఏ లేకపోతే బేసిక్ పే ఆధారంగానే) ఉద్యోగులందరికీ ఒకేలా ఉండవు. కనుక బీమా ప్రయోజనం కనిష్ఠంగా రూ.2.5 లక్షలు, గరిష్ఠంగా రూ.7 లక్షల మధ్య ఎంతైనా రావచ్చు.

పెరిగిన వేతన పరిమితి ప్రకారం ఈడీఎల్ఐ ప్రయోజనాన్ని పెంచితే..

రూ.25,000(బేసిక్ పే, డీఏ)35=రూ.8.75 లక్షలు

రూ.8.75 లక్షలు౦రూ.1.75 లక్షలు=రూ.10.5 లక్షలు

## ఈ వారం ఐపీఓలు: 6 పబ్లిక్ ఇష్యూలు.. రూ.3,825 కోట్లు

ఇంటర్నెట్ డెస్క్: ఈ వారం కూడా దలాల్ స్ట్రీట్‌లో పబ్లిక్ ఇష్యూ సందడి కొనసాగనుంది (బజూఎశీఎఱఅస్త్ర ఖూాం). ఆరు కంపెనీలు దాదాపు రూ.3,825 కోట్లు నిధుల సమీకరణ లక్ష్యంతో సెప్టెంబర్ 22 నుంచి సెప్టెంబర్ 28 మధ్య ఐపీఓకు వస్తున్నాయి. ఎలివేట్ క్యాంపసెస్, వర్మోరా గ్రానిటో వంటి కంపెనీలు ఇందులో ఉన్నాయి. ఐపీఓ నిధులను మూలధన వ్యయం, వ్యాపార విస్తరణ, రుణాల చెల్లింపులు వంటి అవసరాల కోసం ఆయా కంపెనీలు వినియోగించనున్నాయి. గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్ తేదీ ప్రకటించిన అమెజాన్

**ఆరు ఐపీఓలు ఇవే..**

హిల్‌హౌస్ ఇన్వెస్ట్‌మెంట్ మద్దతు ఉన్న ఎలివేట్ క్యాంపసెస్ ఈ వారంలో వచ్చే అతిపెద్ద ఐపీఓ. రూ.2,100 కోట్ల నిధులను సమీకరించనుంది. సెప్టెంబర్ 23న సబ్‌స్క్రిప్షన్ ప్రారంభమై.. సెప్టెంబర్ 25న ముగియనుంది. ధరల శ్రేణి రూ.343 –362గా కంపెనీ నిర్ణయించింది. తాజా షేర్లు, ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లను విక్రయించనున్నారు.

టైల్స్, బాత్‌వేర్ తయారీ కంపెనీ వర్మోరా గ్రానిటో రూ.708 కోట్ల నిధులను ఐపీఓ ద్వారా సమీకరించనుంది. ఒక్కో షేరు ధర రూ.140–148గా కంపెనీ నిర్ణయించింది. సెప్టెంబర్ 22న సబ్‌స్క్రిప్షన్ ప్రారంభమై.. సెప్టెంబర్ 24న ముగియనుంది. ఇంటిగ్రేటెడ్ స్టీల్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ ఏ–వన్ స్టీల్స్ ఇండియా లిమిటెడ్ రూ.405 కోట్ల నిధులను సమీకరించేందుకు ఐపీఓకు వస్తోంది. ధరల శ్రేణి రూ.385–405గా నిర్ణయించింది. సెప్టెంబర్ 24న సబ్‌స్క్రిప్షన్ ప్రారంభమై.. సెప్టెంబర్ 28న ముగియనుంది. తాజా షేర్లు, ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లు విక్రయిస్తున్నారు. ఇంటిగ్రేటెడ్ టెక్నాలజీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు చెందిన ఆర్మీ ఇన్ఫోటెక్ రూ.300 కోట్ల నిధుల సమీకరణతో ఐపీఓకు వస్తోంది. సెప్టెంబర్ 23–25 మధ్య సబ్‌స్క్రిప్షన్ ఉంది. ఒక్కో షేరు ధర రూ.350–375గా కంపెనీ నిర్ణయించింది. కంపెనీ తాజా షేర్లను మాత్రమే విక్రయించనుంది. ఈపీసీ సొల్యూషన్ ప్రొవైడర్ కంపెనీ స్వస్తిక ఇన్‌ఫ్రా రూ.161 కోట్లు నిధుల సమీకరణతో ఐపీఓకు వస్తుంది. ధరల శ్రేణి రూ. 175–185గా కంపెనీ నిర్ణయించింది. సెప్టెంబర్ 23–25 మధ్య సబ్‌స్క్రిప్షన్ ఉంది. అడ్రాయిట్ ఇండస్ట్రీస్ (ఇండియా) రూ.151 కోట్ల నిధుల సమీకరణతో సెప్టెంబర్ 23న ఐపీఓకు వస్తుంది. ధరల శ్రేణి రూ.126– 134గా కంపెనీ నిర్ణయించింది.

సెప్టెంబర్ 23న హీరో మోటార్స్, ఎస్ఎస్ రిటైల్స్, జిందాల్ సుప్రీం కంపెనీల షేర్లు స్టాక్ ఎక్స్ఛేంజీలో లిస్టింగ్ కానున్నాయి. సెప్టెంబరు 24 ఎన్ఎస్ఈ కంపెనీ షేర్లు బీఎస్ఈలో లిస్టింగ్‌కు రానున్నాయి.

## టీమిండియా క్రికెటర్ సంచలన నిర్ణయం..
# 18 ఏళ్ల తర్వాత వేరే జట్టుకు?

రంజీ ట్రోఫీ 2026–27 సీజన్ ప్రారంభానికి ముందు భారత సీనియర్ ఫాస్ట్ బౌలర్ ఉమేష్ యాదవ్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. తన సొంత జట్టు అయిన విదర్భతో 18 ఏళ్ల అనుబంధానికి వీడ్కోలు పలికాడు. రాబోయే దేశవాళీ సీజన్‌లో కొత్త జట్టు తరఫున బరిలోకి దిగేందుకు విదర్భ క్రికెట్ అసోసియేషన్ నుంచి 'నో అబ్జెక్షన్ సర్టిఫికేట్' తీసుకున్నాడు. ఈ విషయాన్ని ఉమేష్ స్వయంగా ధ్రువీకరించాడు. "ఈ సీజన్ నుంచి మరొక రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించాలని నిర్ణయించుకున్నాను. దీనికి సంబంధించి విదర్భ క్రికెట్ అసోసియేషన్ నుంచి ఎన్ఓసీ కూడా లభించింది" అని ఉమేశ్ పేర్కొన్నాడు. అయితే తానూ ఏ జట్టు తరఫున ఆడబోతున్నాడనే విషయాన్ని ఉమేష్ ఇంకా వెల్లడించలేదు. 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' కథనం ప్రకారం.. ఉమేష్ ఇప్పటికే కొన్ని రాష్ట్రాల క్రికెట్ బోర్డులతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.




**18 ఏళ్ల ప్రయాణానికి ముగింపు**

2008–09 సీజన్‌లో విదర్భ తరఫున ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన ఉమేష్.. రెడ్ బాల్ క్రికెట్‌తో పాటు వైట్ బాల్ ఫార్మాట్‌లోనూ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. అయితే భవిష్యత్తులో జట్టులో తన పాత్ర ఏమిటనే దానిపై విదర్భ సెలెక్టర్లు స్పష్టత ఇవ్వకపోవడమే అతడు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అతడు చివరగా విదర్భ తరఫున సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2025–26లో ఆడాడు. ఈ టోర్నీల్లో 4 మ్యాచ్‌లు ఆడి 4 వికెట్లు పడగొట్టాడు. రంజీ ట్రోఫీలో మాత్రం ఆఖరిసారిగా అక్టోబర్ 2024లో నాగ్‌పూర్‌లో ఆంధ్రతో జరిగిన మ్యాచ్‌లోనే ఆడాడు. ఆ తర్వాత అతడు రెడ్‌బాల్ క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు.

### షెఫాలీ శతక మోత ఫైనల్లో టీమిండియా

**నిషిన్ :** డిఫెండింగ్ చాంపియన్ భారత మహిళా క్రికెట్ జట్టు ఆసియాడ్‌లో మరోసారి పసిడి పోరుకు సిద్ధమైంది. ఆదివారం ఏకపక్షంగా సాగిన రెండో సెమీ ఫైనల్స్‌లో షెఫాలీ వర్మ (49 బంతుల్లో 3 ఫోర్లు, 9 సిక్స్‌లతో 100 నాటౌట్) అజేయ శతక గర్జన చేయగా టీమిండియా 114 పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌ను మట్టికరిపించి ఫైనల్‌కు దూసుకెళ్లింది. షెఫాలీకి తోడు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (40), స్మృతి మంధాన (37) ధనాధన్ ఆటతో మొదట బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత ఓవర్లకు 4 వికెట్ల నష్టపోయి 195 పరుగుల భారీ స్కోరు సాధించింది. లక్ష్యఛేదనలో బంగ్లా 15.4 ఓవర్లకు 81 రన్స్‌కే కుప్పకూలింది. ఓపెనర్ దిలారా అక్తర్ (27) టాప్ స్కోరర్. భారత బౌలర్లలో దీప్తి శర్మ (3/7), శ్రీచరణి (2/7) స్పిన్ మాయకు తోడు నందని శర్మ (3/25) తన పేస్‌తో ప్రత్యర్థి బ్యాటర్లను క్రీజులో నిలువనీయలేదు. మరో సెమీస్‌లో శ్రీలంక.. పాకిస్థాన్‌ను ఓడించి ఫైనల్ చేరింది. మంగళ వారం ఇదే వేదికలో భారత్, శ్రీలంక ఫైనల్‌లో అమీతుమీ తేల్చుకోనున్నాయి. 1 టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా మంధాన (4,788) సుజీ బేట్స్ (4,758) ను అధిగమించి ఈ ఫార్మాట్‌లో టాప్ రన్ స్కోరర్‌గా నిలిచింది.




## స్పోర్ట్స్

### ఆస్ట్రేలియాను వణికించిన జింబాబ్వే.. ఒక్క వికెట్ తేడాతో




హరారే వేదికగా జింబాబ్వే–ఆస్ట్రేలియా మధ్య జరిగిన మూడో వన్డే అభిమానులను ఆఖరి వరకు మునివేళ్లపై నిలబెట్టింది. చివరి వరకు నువ్వా–నేనా అన్నట్లు సాగిన ఈ ఉత్కంఠ పోరులో ఒక్క వికెట్ తేడాతో ఆస్ట్రేలియా విజయం సాధించింది. 272 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కంగారూలకు జింబాబ్వే బౌలర్లు చుక్కలు చూపించారు. జోష్ ఇంగ్లిస్ (103) సెంచరీతో కదం తొక్కినప్పటికీ, మిగతా బ్యాటర్లు విఫలం కావడంతో ఆసీస్ కష్టాల్లో పడింది. ఒకానొక దశలో 232 పరుగులకే 8 వికెట్లు కోల్పోవడంతో ఆసీస్‌కు ఓటమి తప్పదని అంతా భావించారు. ఈ సమయంలో 9వ స్థానంలో క్రీజులోకి వచ్చిన పేసర్ నాథన్ ఎల్లిస్ (36 నాటౌట్) బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్ ఆడి జట్టును విజయ తీరాలకు చేర్చాడు. చివరి ఓవర్‌లో ఆసీస్ విజయానికి 9 పరుగులు అవసరం కాగా.. ఎల్లిస్ తొలి బంతికే సిక్స్ బాది విజయాన్ని ఖాయం చేశాడు. కాగా 49వ ఓవర్‌లో ఎల్లిస్ ఇచ్చిన క్యాచ్‌ను మధెవెరే జారవిడవడమే జింబాబ్వే ఓటమికి కారణమైంది. జింబాబ్వే బౌలర్లలో బ్రాడ్ ఎవాన్స్ 4 వికెట్లతో రాణించాడు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన జింబాబ్వే నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 271 పరుగులు చేసింది. కెప్టెన్ సికందర్ రాజా (81 నాటౌట్), క్రైగ్ ఎర్విన్ (59), ఇన్నోసెంట్ కైయా (55) హాఫ్ సెంచరీలతో మెరిశారు. ఆసీస్ బౌలర్లలో నాథన్ ఎల్లిస్ 3, ఆడమ్ జంపా, స్పెన్సర్ జాన్సన్ చెరో 2 వికెట్లు పడగొట్టారు. ఈ విజయంతో మూడు వన్డేల సిరీస్‌ను 3–0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది.



# ‘కదిరి కాళిదాస్’.. ‘కాకా’ నుంచి మెగాస్టార్ క్రేజీ అప్‌డేట్!

మెగాస్టార్ చిరంజీవి మాస్ డైరెక్టర్ బాబీ కొల్లి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ‘కాకా’ ‘వాల్తేరు వీరయ్య’ వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. తాజాగా ఈ చిత్రంలో తన పాత్రకు సంబంధించి లీక్స్ ఇచ్చాడు చిరంజీవి. ఇటీవల జరిగిన ఓ సినిమా వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మెగాస్టార్ చిరంజీవి, స్టేజ్ పై సరదాగా మాట్లాడుతూ తన పాత్రకు సంబంధించి కొన్ని ఆసక్తికర హింట్స్ ఇచ్చారు. ఈ చిత్రంలో ఆయన ‘కదిరి కాళిదాస్’ అలియాస్ ‘సత్యం’ అనే విభిన్నమైన షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. పైకి సాధారణ ప్రజలకోసం ఓ ఆక్వా ఫ్యాక్టరీలో సూపర్‌వైజర్‌గా పనిచేసే సాధారణ వ్యక్తిలా సత్యం కనిపిస్తారని, కానీ తెరవెనుక అండర్‌వాల్డ్‌ను శాసించే శక్తిగా ‘కదిరి కాళిదాస్’ రూపంలో ఆయన అసలు నిజస్వరూపం బట్టబయలవుతుందని సమాచారం.వీశీజఱవం ఈ చిత్రంలో తండ్రీకూతుళ్ల మధ్య వచ్చే బలమైన భావోద్వేగాలు కథకు ప్రధాన ఆత్మగా నిలవనున్నాయి. మలయాళీ నటి అనస్వర రాజన్ చిరంజీవి కూతురు ‘అమ్ములు’ పాత్రలో నటిస్తుండగా, ఆమె మెడిసిన్ చదివే విద్యార్థినిగా కనిపించనుంది. వీరిద్దరి మధ్య నడిచే ఎమోషనల్ బాండింగ్ ప్రేక్షకులను కంటతడి పెట్టించడంతో పాటు సినిమాకే హైలైట్‌గా మారుతుందని చిత్ర యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. ప్రముఖ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అన్ని హంగులు పూర్తి చేసుకుని ఈ పవర్ ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను 2027 సంక్రాంతి కానుకగా జనవరి 13న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయడానికి మేకర్స్ పక్కా ప్రణాళికతో సన్నాహాలు చేస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ కూడా రానుండటంతో మెగా అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




# అడవి నేపథ్యంలో వైల్డ్ యాక్షన్‌తో సత్యదేవ్.. ‘సమవర్తి’ టీజర్ రిలీజ్

వర్సటైల్ ట్యాలెంటెడ్ హీరో సత్యదేవ్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న లేటెస్ట్ ఎకోలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ ‘సమవర్తి’. అజయ్ నాగ్ వి. దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమాకు సంబంధించి మేకర్స్ తాజాగా అధికారిక టీజర్‌ను లాంచ్ చేశారు. విభిన్నమైన కథాంశంతో వస్తున్న ఈ టీజర్ ప్రస్తుతం సినీ వర్గాల్లో మరియు ప్రేక్షకులలో తీవ్ర చర్చనీయాంశమైంది. ప్రకృతికి, మానవులకు మధ్య నడిచే సంఘర్షణ, అడవుల అక్రమ నరికివేత, గిరిజనుల జీవన విధానం వంటి సరికొత్త పాయింట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. టీజర్ ఆరంభంలో వచ్చే వైవిధ్యమైన వాయిస్ ఓవర్ కథపై ఆసక్తిని కలిగిస్తుంది. ఇక ఈ చిత్రంలో ‘మహాదేవ్’ అనే వైల్డ్ అండ్ రగ్డ్ పాత్రలో సత్యదేవ్ కనిపించనున్నారు. ఆయన గెటప్, తెలంగాణ యాసలో చెప్పే పవర్‌ఫుల్ డైలాగులు, ముఖ్యంగా టీజర్ ముగింపులో వచ్చే “ఈసారి మిస్ అవ్వదు” అనే డైలాగ్ సినిమాపై హైప్‌ను తారాస్థాయికి చేర్చాయి.తెలంగాణ వార్తలు అడవులు, ప్రత్యేకమైన లొకేషన్లలో అత్యంత సహజసిద్ధంగా తెరకెక్కించిన విజువల్స్ ఈ సినిమాకి ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. చివరిలో చూపించిన పులి ఎంట్రీ సీన్ మరింత ఉత్కంఠను రేకెత్తిస్తోంది. ఇందులో దిలీష్ పోతన్, రాజీవ్ కనకాల, గానవి లక్ష్మణ్, రవీంద్ర విజయ్, మోహన్ భగత్ వంటి ప్రముఖ తారాగణం నటిస్తోంది. సింజిత్ యర్రమిల్లి సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని రుద్ర పిక్చర్స్ మరియు పంచభూత ప్రొడక్షన్స్ సంస్థలు అత్యున్నత నిర్మాణ విలువలతో భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి. తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్-ఇండియా స్థాయిలో ఈ చిత్రం విడుదల కానుంది.

# ‘ఆయుధం ఏ యుద్ధానికి భయపడదు’.. రష్మిక యాక్షన్ టీజర్



టాలీవుడ్ హీరోయిన్ రష్మిక మందన్నా లీడ్ రోల్‌లో వస్తోన్న లేడీ ఓరియంటెడ్ మూవీ మైసా. ఈ చిత్రాన్ని పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి రవీంద్ర పూలే దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన గ్లింప్స్‌లో రష్మిక లుక్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంది. ఈ చిత్రాన్ని అన్ ఫార్ములా ఫిల్మ్స్ బ్యానర్‌లో భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ టీజర్ రిలీజ్ చేశారు మేకర్స్. ‘అలసిపోయాను.. ఆగిపోయాను.. ఓడిపోయాను’ అనే రష్మిక డైలాగ్‌తో ఈ టీజర్ ప్రారంభమైంది. ఈ టీజర్ చూస్తుంటే తనకు జరిగిన అన్యాయంపై పోరాటం చేసే మహిళ పాత్రలో రష్మిక కనిపించనున్నట్లు తెలుస్తోంది. ‘యుద్ధానికి ఆయుధమంటే భయం కానీ.. ఆయుధం ఏ యుద్ధానికి భయపడదు’ అనే డైలాగ్ మైసాపై మరింత ఆసక్తి పెంచుతోంది. రష్మిక ఫైట్ సీన్స్ చూస్తుంటే ఫుల్ యాక్షన్ మోడ్‌లో ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లు తెలుస్తోంది. ఈ మూవీని నవంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. ఈ చిత్రానికి జేక్స్ బేజోయ్ సంగీతమందిస్తున్నారు.




# ఎమోషన్... థ్రిల్

దినేష్ తేజ్, దశ్విక .కె హీరో హీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం. ‘తత్వం’. అర్జున్ కోల దర్శకత్వంలో వంశీ సీమకుర్తి, శ్వేత పసుపులేటి నిర్మించిన ఈ చిత్రం అక్టోబరు 2న విడుదల కానుంది. ఈ సందర్భంగా అర్జున్ కోల మాట్లాడుతూ -- “మన చుట్టూ జరుగుతున్న సంఘటనల ఆధారంగా ఈ కథను తయారు చేసుకున్నాను. వంశీగారి ‘అన్వేషణ’ సినిమా తరహాలో ప్రేక్షకులను ఆకట్టుకునే సినిమా ఇది. ఈ చిత్రంలోని ఓ ట్విస్ట్ ప్రేక్షకులకు షాకింగ్‌గా ఉంటుంది” అని చెప్పారు. “మంచి ఎమోషనల్ థ్రిల్లర్ సినిమా ఇది” అన్నారు నిర్మాతలు. ఈ సినిమాకు సంగీతం: చేతన్ భరద్వాజ్.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512